తెలంగాణ
TELANGANA MUCHATLU
ముచ్చట్లు
TELTEL/2023/88710
ఎడిటర్ : బొల్లెపాక రాజేష్
తెలుగు దిన పత్రిక
వరంగల్ | బుధవారం-09- జూలై - 2025 | సంపుటి : 3 | సంచిక : 43 | పేజీలు - 8 | వెల : రూ 5 | www.telanganamuchatlu.in

# రాష్ట్రాభివృద్ధికి సహాయ, సహకారాలు అందించండి

- వాణిజ్య, పరిశ్రమల శాఖ మంత్రి పీయూష్ గోయల్‌తో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమావేశం
- స్మార్ట్ సిటీకి అవసరమైన నీటి సరఫరా, విద్యుత్‌కు ఆర్థిక సహాయం అందించండి
- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి



2లో..



## ఢిల్లీలో వైఎస్సార్‌కు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నివాళులు

- ఇందిరమ్మ ఇళ్లు, రుణమాఫీతో వైఎస్సార్ ప్రజల మనసు గెలిచారన్న ముఖ్యమంత్రి
- రాహుల్ గాంధీని ప్రధానిగా చూడాలన్నది వైఎస్సార్ ఆశయమని వ్యాఖ్య
- ఆయన ఆశయ సాధన కోసం కృషి చేస్తామని స్పష్టీకరణ
- మాజీ ప్రధాని చంద్రశేఖర్ వర్ధంతి సందర్భంగా ఆయనకూ నివాళులు

హైదరాబాద్, (తెలంగాణ ముచ్చట్లు)

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి, దివంగత వైఎస్ రాజశేఖర్ రెడ్డి జయంతి సందర్భంగా తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆయనకు ఘనంగా నివాళులర్పించారు. మంగళవారం ఢిల్లీలోని తన అధికారిక నివాసంలో వైఎస్సార్ చిత్రపటానికి పూలమాల వేసి ఆయన సేవలను స్మరించుకున్నారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ, వైఎస్సార్ తన సంక్షేమ పథకాలతో ప్రజల హృదయాల్లో చెరగని ముద్ర వేశారని కొనియాడారు. ఇందిరమ్మ ఇళ్లు, రైతు రుణమాఫీ, జలయజ్ఞం, ఔటర్ రింగు రోడ్డు, పింఛన్ల పెంపు వంటి కార్యక్రమాల ద్వారా ఆయన చిరస్థాయిగా నిలిచిపోయారని గుర్తుచేశారు. రాహుల్ గాంధీని ప్రధానమంత్రిని చేయాలన్నదే వైఎస్సార్ ఆశయమని, ఆయన కలను నెరవేర్చేందుకు తామంతా కృషి చేస్తామని స్పష్టం చేశారు. అనంతరం, మాజీ ప్రధానమంత్రి చంద్రశేఖర్ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి కూడా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నివాళులర్పించారు. దేశం క్లిష్ట పరిస్థితుల్లో ఉన్నప్పుడు ప్రధానిగా చంద్రశేఖర్ అందించిన సేవలను ఆయన గుర్తు చేసుకున్నారు. నెహ్రూ, ఇందిరాగాంధీ హయాంలో కాంగ్రెస్ నేతగా కీలక విధాన నిర్ణయాల్లో పాలుపంచుకున్నారని ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో ఎంపీలు డాక్టర్ మల్లు రవి, చామల కిరణ్ కుమార్ రెడ్డి, రాష్ట్ర ప్రభుత్వ క్రీడా సలహాదారు ఏపీ జితేందర్ రెడ్డి, రోహిన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.




## చర్చకు వచ్చే సత్తా లేనప్పుడు సవాల్ చేయొద్దు

- ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి రచ్చ చేయటమే తెలుసు..
- చర్చ చేయటం రాదు
- సవాల్ చేస్తే రేవంత్‌రెడ్డి ఎందుకు రాలేదు
- రేవంత్‌రెడ్డి ముక్కు నేలకు రాసి కేసీఆర్‌కు క్షమాపణ చెప్పాలి
- బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు

2లో..

## దేవాలయ భూములు కబ్జా చేస్తే పీడీ యాక్ట్ పెడతాం

- ఏపీలోని పురుషోత్తపట్నంలో భూ ఆక్రమణలను అడ్డుకున్న ఈవో
- గ్రామస్థుల దాడిలో స్పృహ కోల్పోయిన ఈవో రమాదేవి
- విషయంలో జోక్యం చేసుకోవాలని ఏపీ సీఎం చంద్రబాబుకు మంత్రి విజ్ఞప్తి
- భద్రాచలం ఆసుపత్రిలో ఈవోకు కొనసాగుతున్న చికిత్స

హైదరాబాద్, (తెలంగాణ ముచ్చట్లు)



భద్రాచలం రామాలయం ఈవో రమాదేవిపై జరిగిన దాడి ఘటనపై తెలంగాణ దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ తీవ్రంగా స్పందించారు. దేవాలయ భూములను కబ్జా చేసేందుకు ప్రయత్నిస్తే ఎంతటి వారైనా ఉపేక్షించేది లేదని, వారిపై పీడీ యాక్ట్ నమోదు చేసి కఠిన చర్యలు తీసుకుంటామని ఆమె హెచ్చరించారు. ఈవోలపై దాడులు చేయడం సరికాదని, ఇలాంటివి పునరావృతమైతే సహించే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు.

మిగతా 2లో..

## మూడు జిల్లాల్లో అతిభారీ వానలు

- ఆరెంజ్ అలెర్ట్ జారీ చేసిన ఐఎండీ

హైదరాబాద్, (తెలంగాణ ముచ్చట్లు)



తెలంగాణలో రాబోయే మూడురోజుల వర్షా లు కురిసే అవకాశం ఉందని వాతావరణశాఖ తెలిపింది. మంగళవారం ఆదిలాబాద్, ఆసిఫాబాద్, నిర్మల్ జిల్లాల్లో ఉరుములు, మెరుపులు, గంటకు 40 నుంచి 50 కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులు వీస్తూ అతిభారీ వర్షా లు కురుస్తాయని హెచ్చరించింది. ఈ క్రమంలో ఈ మూడు జిల్లాలకు వాతావరణశాఖ ఆరెంజ్ అలెర్ట్ జారీ చేసింది.

2లో..

## చిన్నపిల్లాడిలా మాట్లాడుతున్న కేటీఆర్

- మా రాజకీయ అనుభవం ముందు కేటీఆర్ జీరో
- ముఖ్యమంత్రి రేవంత్‌తో చర్చించే స్థాయి కేటీఆర్‌కు లేదు
- కేటీఆర్ సర్పంచ్‌గానైనా గెలిచారా అని ప్రశ్న
- పదవి పోగానే కేటీఆర్ అల్లాడిపోతున్నారని వ్యాఖ్యలు
- గాడిదలు లాంటి మాటలంటే సహించేది లేదని హెచ్చరిక
- కేటీఆర్ విమర్శలు ఆపితే మేమూ ఆపేస్తామన్న జగ్గారెడ్డి



హైదరాబాద్, (తెలంగాణ ముచ్చట్లు)

బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌పై టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి తీవ్ర విమర్శలు చేశారు. తమ సుదీర్ఘ రాజకీయ అనుభవం ముందు కేటీఆర్ ఒక జీరో అని, ఆయన ఒక చిన్న పిల్లాడిలా మాట్లాడుతున్నారని ఎద్దేవా చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని చర్చకు పిలిచే స్థాయి కేటీఆర్‌కు లేదని అన్నారు. మంగళవారం నాడు గాంధీ భవన్‌లో మీడియాతో మాట్లాడిన జగ్గారెడ్డి, కేటీఆర్ రాజకీయ ప్రస్థానాన్ని ప్రశ్నించారు.

మిగతా 2లో..



## సిటీ సివిల్ కోర్టుకు బాంబు బెదిరింపు

2లో..



## శ్రీశైలం డ్యామ్ గేట్లు ఎత్తివేత

శ్రీశైలం , (తెలంగాణ ముచ్చట్లు)

శ్రీశైలం జలాశయం క్రస్ట్ గేట్లను ఎత్తివేశారు. దాంతో కృష్ణమ్మ పరవళ్లు తొక్కుతూ నాగార్జునసాగర్ వైపుకు పరుగులు తీస్తున్నది. ఏపీ ముఖ్యమంత్రి నారాచంద్రబాబు నాయుడు ఆనకట్టపై కృష్ణమ్మ ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం కృష్ణమ్మకు పసుపు, కుంకుమ, చీరసారెలను సమర్పించారు. ఆ తర్వాత ఆనకట్టపై 6, 7, 8, 11 గేట్ల ద్వారా లాంచనప్రాయంగా నీటిని విడుదల చేశారు.

2లో..

## అక్రమ నిర్మాణాలపై హైడ్రా ఉక్కుపాదం

- పార్క్ స్థలం కబ్జా చేశారంటూ హైడ్రాకు ఫిర్యాదు
- రాజేంద్రనగర్‌లో కూల్చివేతలు

హైదరాబాద్, (తెలంగాణ ముచ్చట్లు)

అక్రమ నిర్మాణాలపై హైడ్రా అధికారులు కొరడా ఝళిపించారు. రాజేంద్రనగర్‌లో ఇవాళ (మంగళవారం) హైడ్రా అధికారులు కూల్చివేతలు చేపట్టారు. పార్క్ స్థలం కబ్జా చేశారంటూ నలందానగర్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు హైడ్రాకు ఫిర్యాదు చేశారు. ఆ ఫిర్యాదు మేరకు నలందానగర్‌కు హైడ్రా అధికారులు చేరుకున్నారు. ఈ క్రమంలో హైడ్రా అధికారులతో స్థానికులు వాగ్వాదానికి దిగారు. జేసీబీ వాహనాలకు అడ్డంగా మహిళలు పడుకున్నారు. తమ పట్టా భూముల్లో తాము నిర్మాణం చేసుకున్నామని పట్టాదారులు వాదించారు. హైదర్‌గూడ విలేజ్ సర్వే నంబర్‌లోని 16లో 1000 గజాల పార్క్ స్థలం కబ్జా చేసి ప్రహరీ నిర్మించారని హైడ్రా అధికారులు చెబుతున్నారు. భారీగా పోలీసు బందోబస్తు నడుమ ప్రహరీని కూల్చివేశారు.

మిగతా 2లో..



తెలంగాణ ముచ్చట్లు
TELANGANA MUCHATLU
ఎడిటర్ : బొల్లెపాక రాజేష్
తెలుగు దిన పత్రిక

# రాష్ట్రాభివృద్ధికి సహాయ, సహకారాలు అందించండి

**న్యూఢిల్లీ (తెలంగాణ ముచ్చట్లు)**



తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి న్యూఢిల్లీ పర్యటన బిజీ బిజీగా సాగుతోంది. ఈ పర్యటనలో భాగంగా పలువురు కేంద్ర మంత్రులతో సీఎం రేవంత్ వరుసగా భేటీ అవుతున్నారు. అందులోభాగంగా మంగళవారం కేంద్ర వాణిజ్య, పరిశ్రమల శాఖ మంత్రి పీయూష్ గోయల్‌తో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమావేశమయ్యారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్రాభివృద్ధికి సహాయ, సహకారాలు అందించాలని ఆయనకు సీఎం వినతి పత్రం అందజేశారు. ఉమ్మడి మెదక్ జిల్లాలోని జహీరాబాద్ ఇండస్ట్రీయల్ స్మార్ట్ సిటీ అభివృద్ధికి సహకరించాలని కోరారు. అందులోభాగంగా జాతీయ పారిశ్రామిక కారిడార్ అభివృద్ధి, అమలు ట్రస్ట్ ఆమోదించిన రూ. 596.61 కోట్లను త్వరగా విడుదల చేయాలని కేంద్ర మంత్రికి ఆయన విజ్ఞప్తి చేశారు. స్మార్ట్ సిటీకి అవసరమైన నీటి సరఫరా, విద్యుత్ తదితర మౌలిక సదుపాయాలకు ఆర్థిక సహాయం అందించాలని అడిగారు. హైదరాబాద్ వరంగల్ పారిశ్రామిక కారిడార్‌లో భాగంగా వరంగల్ విమానాశ్రయానికి నిధులు మంజూరు చేయాలని కేంద్ర మంత్రిని ఈ సందర్భంగా సీఎం రేవంత్ అభ్యర్థించారు. హైదరాబాద్ బెంగళూరు ఏరో డిఫెన్స్ కారిడార్ మంజూరు చేయాలని కోరారు. అలాగే హైదరాబాద్ విజయవాడ పారిశ్రామిక కారిడార్ ఫీజిబిలిటీని అధ్యయనం చేస్తున్నట్లు కేంద్ర మంత్రి దృష్టికి ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి తీసుకెళ్లారు. తెలంగాణ ప్రభుత్వం ఆదిభట్లలో అత్యుత్తమ మౌలిక సదుపాయాలతో ప్రత్యేక రక్షణ, ఏరోస్పేస్ పార్కును ఏర్పాటు చేసిందని.. ఈ నేపథ్యంలో హైదరాబాద్ బెంగళూరు పారిశ్రామిక కారిడార్‌ను ఏరోడిఫెన్స్ కారిడార్‌గా మంజూరు చేయాలని కేంద్ర మంత్రికి సీఎం విజ్ఞప్తి చేశారు. పెట్టుబడులకు సిద్ధంగా ఉన్న వంద ప్లగ్ అండ్ ప్లే పారిశ్రామిక పార్కుల అభివృద్ధికి సంబంధించిన ప్రతిపాదనలు సమర్పిస్తామని.. వాటికి సైతం మోదీ ప్రభుత్వం మద్ధతుగా నిలవాలని ఈ సందర్భంగా కేంద్ర మంత్రి పీయుష్ గోయెల్‌ను సీఎం రేవంత్ రెడ్డి కోరారు.




# చర్చకు వచ్చే సత్తా లేనప్పుడు సవాల్ చేయెుద్దు

**హైదరాబాద్, (తెలంగాణ ముచ్చట్లు)**

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి రచ్చ చేయటమే తెలుసు.. చర్చ చేయటం రాదని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు విమర్శించారు. సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌కి రావాలని తాను సవాల్ చేస్తే రేవంత్‌రెడ్డి ఎందుకు రాలేదని ప్రశ్నించారు. రైతులపై చర్చకు సీఎం రేవంత్‌రెడ్డి కోసం తాను సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో వేచి చూస్తున్నానని స్పష్టం చేశారు. తనతో చర్చకు రాకుండా.. రేవంత్‌రెడ్డి ఢిల్లీకి పారిపోయారని సెటైర్లు గుప్పించారు. తాను చెప్పినట్లుగానే చర్చకు వచ్చానని.. రేవంత్‌రెడ్డి ఎక్కడంటూ మాజీ మంత్రి కేటీఆర్ నిలదీశారు. ఈ క్రమంలో సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో కేటీఆర్.. సీఎం రేవంత్‌రెడ్డి ఢిల్లీ పరార్ అంటూ బీఆర్ఎస్ శ్రేణులు నినాదాలు చేశారు. ఈ సందర్భంగా మీడియాతో మాజీ మంత్రి కేటీఆర్ మాట్లాడారు. రేవంత్‌రెడ్డి ముక్కు నేలకు రాసి కేసీఆర్‌కు క్షమాపణ చెప్పాలని అన్నారు. చర్చకు వచ్చే సత్తా లేనప్పుడు.. రేవంత్‌రెడ్డి మరోసారి సవాల్ చేయొద్దని హితవు పలికారు. రేవంత్‌రెడ్డి ఢిల్లీ వెళ్లింది యూరియా బస్తాల కోసం కాదని చెప్పుకొచ్చారు. ఏ బస్తాలు మోసి రేవంత్ ముఖ్యమంత్రి పదవి కాపాడుకుంటున్నారో అందరికీ తెలుసునని విమర్శించారు. ఏ బేసిన్ ఎక్కడుందో కూడా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి తెలియదని ఎద్దేవా చేశారు. రేవంత్‌రెడ్డి హయాంలో నీళ్లు ఆంధ్రకు.. నిధులు ఢిల్లీకి.. నియామకాలు రేవంత్ తొత్తులకు అని షాకింగ్ కామెంట్స్ చేశారు. రేవంత్‌రెడ్డి గురువు చంద్రబాబు కోసం తెలంగాణ నీళ్లను ఆంధ్రకు పంపుతున్నారని ఆరోపించారు మాజీ మంత్రి కేటీఆర్. నాలుగు రోజులు మోసాలు చేసి రేవంత్ తప్పించుకోవచ్చు... కానీ ప్రజలు క్షమించరని మాజీ మంత్రి కేటీఆర్ హెచ్చరించారు. సవాల్ విసిరి మాట తప్పటం సీఎం రేవంత్‌రెడ్డికి అలవాటేనని సెటైర్లు గుప్పించారు. 2018లో కొండగల్‌లో ఓడిపోతే రాజకీయ సన్యాసం తీసుకుంటానని మాట తప్పారని ఎద్దేవా చేశారు. తనతో చర్చకు మంత్రులను అయినా పంపుతారనుకున్నానని కానీ వారు కూడా రాలేదని విమర్శించారు. ప్రజా సమస్యలపై మళ్లీ ఎప్పుడైనా చర్చకు పిలిచినా రేవంత్‌రెడ్డితో మాట్లాడటానికి తాను సిద్ధమేనని ఛాలెంజ్ చేశారు. ప్లేస్, టైం రేవంత్‌రెడ్డి డిసైడ్ చేయాలని సవాల్ విసిరారు. సీఎం రేవంత్‌రెడ్డి స్థాయికి తాము చాలని... కేసీఆర్ అవసరం లేదని స్పష్టం చేశారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే ఆరు గ్యారంటీలు ఇస్తామని అన్నారని... బాండ్ పేపర్లు కూడా రాసి ఇచ్చారని.. వాటిని ఎందుకు పూర్తిగా ఇవ్వడం లేదని మాజీ మంత్రి కేటీఆర్ ప్రశ్నల వర్షం కురిపించారు.

# దేవాలయ భూములు కబ్జా చేస్తే పీడీ యాక్ట్ పెడతాం

(మొదటి పేజీ తరువాయి)



ఆంధ్రప్రదేశ్‌లోని పురుషోత్తపట్నంలో ఉన్న భద్రాచలం దేవాలయ భూముల్లో జరుగుతున్న ఆక్రమణలను అడ్డుకునేందుకు ఈవో రమాదేవి మంగళవారం తన సిబ్బందితో కలిసి వెళ్లారు. ఈ క్రమంలో అక్కడి గ్రామస్థులు కొందరు ఆమెపై దాడికి పాల్పడ్డారు. ఈ దాడిలో తీవ్ర అస్వస్థతకు గురైన ఆమె స్పృహతప్పి పడిపోయారు. వెంటనే సిబ్బంది ఆమెను భద్రాచలంలోని ఏరియా ఆసుపత్రికి తరలించారు. ప్రస్తుతం ఆమె అక్కడే చికిత్స పొందుతున్నారు. ఈ ఘటన రెండు రాష్ట్రాల మధ్య సున్నితమైన అంశం కావడంతో, మంత్రి కొండా సురేఖ వెంటనే స్పందించారు. ఈ సమస్య పరిష్కారానికి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు చొరవ చూపాలని ఆమె విజ్ఞప్తి చేశారు. దశాబ్దాలుగా ఉన్న ఈ భూముల వివాదాన్ని పరిష్కరించి, ఆలయ ఆస్తులను కాపాడాలని కోరారు



# శ్రీశైలం డ్యామ్ గేట్లు ఎత్తివేత

(మొదటి పేజీ తరువాయి)

అంతకు ముందు సీఎం శ్రీశైలం భ్రమరాంబ సమేత మల్లికార్జున స్వామివారలను దర్శించుకున్నారు. సీఎం వెంట పలువురు మంత్రులు, అచ్చంపేట నియోజకవర్గ ఎమ్మెల్యే చిక్కుడు వంశీకృష్ణ ఉన్నారు. కృష్ణా నదీ పరివాహక ప్రాంతంతో పాటు ఎగువ ప్రాంతాల్లో భారీ వర్షాలు కురుస్తున్నాయి. దీంతో జలాశయానికి వరద పోటెత్తుతున్నది. సుంకేశుల, జురాల నుంచి 1.70లక్షల క్యూసెక్కులకరుపైగా వరద నీరు వచ్చి చేరుతున్నది. ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటినిల్వ 885 అడుగులు కాగా.. ప్రస్తుతం 882 అడుగుల మేర నీరు ఉందని అధికారులు పేర్కొన్నారు. ప్రస్తుతం కుడి, ఎడమ జల విద్యుదుత్పత్తి కేంద్రాల్లో విద్యుత్ ఉత్పత్తి అవుతున్నది.



# చిన్నపిల్లాడిలా మాట్లాడుతున్న కేటీఆర్

(మొదటి పేజీ తరువాయి)

"మేమంతా ఎన్నో వ్యయప్రయాసలకోర్చి క్షేత్రస్థాయి నుంచి నాయకులుగా ఎదిగాం. కేటీఆర్ తన తండ్రి సీటిస్తే నేరుగా ఎమ్మెల్యే అయ్యారు. ఆయనెప్పుడైనా సర్పంచ్‌గా గెలిచారా? జడ్పీటీసీగా గెలిచారా? రాజకీయాల్లోని కష్టనష్టాలు, ఒడిదుడుకులు ఆయనకు ఎలా తెలుస్తాయి?" అని జగ్గారెడ్డి నిలదీశారు. కేటీఆర్ నోరు తెరిస్తే అబద్ధాలు చెబుతున్నారని, కాంగ్రెస్ నేతలను "గాడిదలు" అంటూ విమర్శిస్తే సహించేది లేదని హెచ్చరించారు. "మీరు మమ్మల్ని ఒక మాట అంటే మేము పది మాటలు అంటాం. మీరు ముఖ్యమంత్రిని దూషించడం ఆపేస్తే, మేము కూడా ప్రతి విమర్శలు ఆపేస్తాం" అని స్పష్టం చేశారు. 18 నెలలు అధికారం లేకపోయేసరికి కేటీఆర్ గట్టున పడ్డ చేపలా కొట్టుకుంటున్నారని జగ్గారెడ్డి విమర్శించారు. సోదరి కవిత అరెస్టు వ్యవహారంతో ఆయన తీవ్ర ఒత్తిడిలో ఉన్నారని, అందుకే తరచూ విదేశీ పర్యటనలకు వెళుతున్నారని ఆరోపించారు. కాంగ్రెస్‌ను విమర్శించే ముందు



# మూడు జిల్లాల్లో అతిభారీ వానలు

(మొదటి పేజీ తరువాయి)

అలాగే, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, కరీంనగర్, పెద్దపల్లి, జయశంకర్, భూపాలపల్లి, ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ, జనగాం, సిద్దిపేట, యాదాద్రి భువనగిరి, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజ్‌గిరి, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి జిల్లాల్లో బలమైన ఈదురుగాలులతో భారీ వర్షాలు కొనసాగుతాయని పేర్కొంది. బుధవారం ఆదిలాబాద్, ఆసిఫాబాద్, మంచిర్యాల నిర్మల్ జిల్లాల్లో భారీ వర్షాలు కురుస్తాయని.. నిజామాబాద్, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, పెద్దపల్లి, కరీంనగర్, భూపాలపల్లి, ములుగు, కొత్తగూడెం, ఖమ్మం, నల్గొండ, మహబూబాబాద్, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజ్‌గిరి, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి జిల్లాల్లో అక్కడక్కడ మోస్తరు వర్షాలు నమోదవుతాయని పేర్కొంది. గురువారం ఆదిలాబాద్, కుమ్రంభీం ఆసిఫాబాద్, నిర్మల్, మంచిర్యాల, జగిత్యాల, నిజామాబాద్, రాజన్న సిరిసిల్ల, కరీంనగర్, పెద్దపల్లి, భూపాలపల్లి, ములుగు, కొత్తగూడెం, ఖమ్మం, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ, సంగారెడ్డి, వికారాబాద్, మెదక్, కామారెడ్డి జిల్లాల్లో ఈదురుగాలులతో కూడిన వానలు పడుతాయని చెప్పింది. ఈ క్రమంలో ఆయా జిల్లాలకు వాతావరణశాఖ ఎల్లో అలెర్ట్‌ను జారీ చేసింది.

# నారాయణగిరి వాసికి డాక్టరేట్ అవార్డు

- **అవార్డు గ్రహీత సీనియర్ జర్నలిస్ట్ వక్కల వెంకటస్వామి**

**హనుమకొండ,తెలంగాణ ముచ్చట్లు:**

హనుమకొండ జిల్లా నారాయణగిరి గ్రామానికి చెందిన వక్కల వెంకటస్వామికి గౌరవ డాక్టరేట్ అవార్డు లభించింది. గత 22 సంవత్సరాలుగా జర్నలిస్టుగా సేవలందిస్తూ, పత్రికా సంపాదకునిగా వ్యవహరిస్తూ ఆయన తన విలేఖరి జీవితాన్ని పూర్తిగా సామాజిక సేవకే అంకితం చేశారు.

సమాజంలో జరిగే అవినీతి, అక్రమాలను తన పత్రిక, ఛానల్‌ల ద్వారా వెలికి తీస్తూ ప్రజలను చైతన్య పరచడంలో ఆయన ముఖ్య పాత్ర పోషిస్తున్నారు. "నా వివేకం" అనే స్వచ్ఛంద సంస్థను స్థాపించి అనాధ పిల్లలకు పుస్తకాలు, బట్టలు, వృద్ధాశ్రమాలకు నిత్యావసరాలు, వికలాంగులకు అవసరమైన సహాయ సామగ్రి అందిస్తూ సేవలందిస్తున్నారు. యువతలో చైతన్యం కలిగించడంలో కూడా ఆయన పొటిస్తున్న పాత్ర ప్రశంసనీయం.

ఈ సేవలను గుర్తించి గ్లోబల్ హ్యూమన్ పీస్ యూనివర్సిటీ - వర్చ్యువల్ ఇన్స్టిట్యూట్ (డెలివేర్ స్టేట్,యూఎస్ఏ) వారు ఆయనకు గౌరవ డాక్టరేట్ అవార్డును ప్రకటించారు. భారతీయ విద్యా భవన్ చెన్నై వేదికగా వివిధ దేశాలు, రాష్ట్రాల అతిథుల సమక్షంలో జరిగిన కార్యక్రమంలో, యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ డాక్టర్ కే వెంకటేష్ చేతుల మీదుగా వక్కల వెంకటస్వామి ఈ గౌరవాన్ని అందుకున్నారు.సామాజిక హితమే ధ్యేయంగా నిరంతరం ప్రజలకోసం కృషి చేస్తున్న వెంకటస్వామికి పలువురు అభినందనలు తెలియజేశారు.







# సిటీ సివిల్ కోర్టుకు బాంబు బెదిరింపు

**హైదరాబాద్, (తెలంగాణ ముచ్చట్లు)**

హైదరాబాద్‌లో వరుస బాంబు బెదిరింపులు కలకలం రేపాయి. రాజ్ భవన్, సిటీ సివిల్ కోర్టు, జడ్జి చాంబర్స్, జింఖానా క్లబ్, జడ్జి క్వార్టర్స్‌లో బాంబులు పెట్టినట్లు గుర్తు తెలియని వ్యక్తులు మెయిల్ చేశారు. మొదట సిటీ సివిల్ కోర్టులో బాంబు పెట్టినట్లు గుర్తు తెలియని దుండగుడు ఫోన్ చేసి బెదిరించాడు. దీంతో అప్రమత్తమైన పోలీసులు కోర్టు సిబ్బందిని బయటకు పంపి.. బాంబు స్క్వాడ్, డాగ్ స్క్వాడ్‌తో తనిఖీలు చేపట్టారు. ఆ తర్వాత రాజ్‌భవన్‌లోనూ బాంబు పెట్టినట్లు మెయిల్ రావడంతో పోలీసులు తనిఖీలు చేస్తున్నారు.

# అక్రమ నిర్మాణాలపై హైడ్రా ఉక్కుపాదం

(మొదటి పేజీ తరువాయి)

ఎలాంటి నోటీసులు ఇవ్వకుండా కూల్చివేతలు చేపట్టడం సరికాదని పట్టాదారులు ఆవేదన వ్యక్తం చేశారు. అయితే.. రాజేంద్రనగర్‌లో హైడ్రా అధికారులు కూల్చివేతలు చేపట్టారు. కూల్చివేయడానికి వచ్చిన అధికారులతో వాగ్వాదానికి స్థానికులు దిగారు. దీంతో ఆ ప్రాంతంలో హై టెన్షన్ వాతావరణం నెలకొంది. పార్క్ స్థలం కబ్జా చేయడంతోనే కూల్చివేతలు చేపట్టామని అధికారులు చెబుతున్నారు. దీంతో హైడ్రా సిబ్బందికి, స్థానికులకు మధ్య ఘర్షణ నెలకొంది. భారీ పోలీస్ బందోబస్తు నడుమ అధికారులు కూల్చివేతలు చేపట్టారు. హైడ్రా పోలీస్ స్టేషన్ ఏర్పాటు చేసిన తర్వాత అధికారులు మరింత దూకుడుగా వెళ్తున్నారు. ఎక్కడైనా అక్రమ నిర్మాణాలు ఉన్నాయని అధికారులకు ఫిర్యాదులు వస్తే వెంటనే రంగంలోకి దిగి చర్యలు చేపడుతున్నారు.













# అంబరాన్ని అంటిన సంబరాలు

**అట్టహాసంగా ఎమ్మెల్యే కడియం శ్రీహరి పుట్టినరోజు వేడుకలు.**
**జఫర్ గడ్, స్టేషన్ ఘనపూర్ రక్తదానం చేసిన కార్యకర్తలు**
**లెక్చరర్ ఉన్న నన్ను పిలిచి ఎన్టీ రామారావు ఎమ్మెల్యే టికెట్ ఇచ్చారు**
**గత 30ఏళ్లుగా నియోజకవర్గ ప్రజలు నన్ను ఆదరించి ఆశీర్వదిస్తున్నారు**
**ఎన్ని జన్మలు ఎత్తినా నియోజకవర్గ ప్రజల ఋణం తీర్చుకోలేను.**
**ఏనాడూ పదవుల కోసం తిరగలేదు... పదవులే నా దగ్గరకు వచ్చాయి.**
**నేను రాజకీయాలలో ఉన్నన్ని రోజులు తప్పు చేయను.**
**నిజాయితీగా ఉంటేనే గుర్తింపు వస్తుంది.**
**నియోజకవర్గ అభివృద్ధి నాకున్న, ఏకైక లక్ష్యం**



**స్టేషన్ ఘనపూర్, తెలంగాణ ముచ్చట్లు**

రాజకీయాలలో అడుగు పెట్టిన నాటిన నుండి ఏనాడూ తప్పు చేయలేదని నా నిజాయితీ నే నా గుర్తింపుకు కారణం అని మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు.

ఎమ్మెల్యే కడియం శ్రీహరి పుట్టిన రోజు సందర్భంగా జఫర్గడ్ మండల కేంద్రంలో ని సామాజిక ఆరోగ్య కేంద్రంలో, స్టేషన్ ఘనపూర్ పట్టణ కేంద్రంలో ఏర్పాటు చేసిన రక్త దాన శిబిరాన్ని వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య తో కలిసి ఎమ్మెల్యే కడియం శ్రీహరి గారు ప్రారంభించారు. రక్తదానం చేసిన వారికి సర్టిఫికెట్లను అందజేశారు.

అనంతరం కమ్యూనిటీ హెల్త్ సెంటర్ లో చికిత్స పొందుతున్న రోగులను పరామర్శించి వారికి అందుతున్న వైద్య సేవలు గురించి అడిగి తెలుసుకున్నారు. అనంతరం వైద్యులతో సమావేశమైన ఎంపీ, ఎమ్మెల్యే హెల్త్ సెంటర్ లో డెలివరీల సంఖ్యతో పాటు ఔట్ పేషెంట్ ఇన్ పేషెంట్ సంఖ్య పెరిగేలా చూడాలన్నారు. డయాలసిస్ సేవలు గురించి అడిగి తెలుసుకున్నారు. స్థానిక ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని సూచించారు.

అలాగే స్టేషన్ ఘనపూర్పట్టణ కేంద్రంలో ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు.

**అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఎంపీ డా. కడియం కావ్య మాట్లాడుతూ....**

అన్ని దానాల్లో కెల్లా రక్తదానం గొప్పదని, రక్తదానం చేయడం అంటే ప్రాణదానం చేయటమే అని అన్నారు. నిత్యం ఎన్నో రోడ్డు ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయని, థలసీమియా వ్యాధిగ్రస్తులకు రక్తం చాలా అవసరమని, అలాంటి వారిని కాపాడేందుకు రక్తదానం చేయడం అవసరం అన్నారు. ఆరోగ్యవంతులైన ప్రతి ఒక్కరు గొప్పదనం చేయాలని పిలుపునిచ్చారు. కడియం శ్రీహరి జన్మదిన సందర్భంగా రక్తదానం చేసిన ప్రతి ఒక్కరికి హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు.

**ఎమ్మెల్యే కడియం శ్రీహరి మాట్లాడుతూ.....**

రక్త దానం ప్రాణ దానంతో సమానమని ప్రాణాపాయ స్థితిలో ఉన్నవారికీ రక్త దానం సంజీవనిలా ఉపయోగపడుతుందని తెలిపారు. నా పుట్టినరోజున ఇంత గొప్ప కార్యక్రమాన్ని నిర్వహించినందుకు పేరు పేరునా కృతజ్ఞతలు తెలియజేశారు.

నిజానికి నా పుట్టినరోజు నాకు తెలియదని నా సర్టిఫికెట్ లో ఉన్న తేదీనే పుట్టినరోజుగా నిర్వహించడం జరుగుతుందని అన్నారు. తాను అత్యంత పేద కుటుంబంలో జన్మించానని కూలి పనులు చేస్తూ చదువుకున్నాని తెలిపారు. 10వ తరగతిలో పాఠశాల టాపర్ గా ఉత్తీర్ణత సాధించాని, అప్పుడు మా గ్రామ సర్పంచ్ నన్ను హన్మకొండ లోని సోషల్ వెల్ఫేర్ హాస్టల్ లో చేర్పించారని అన్నారు. ఎమ్మెస్సి చదువుతున్నప్పుడే నాకు లెక్చరర్ గా ఉద్యోగం వచ్చిందని తెలిపారు.

1987లో అప్పటి ముఖ్యమంత్రి ఎన్.టీ రామారావు ఫోన్ చేసి కార్పొరేషన్ ఎన్నికలలో పోటీ చేయాలనీ అన్నాడు. ఉద్యోగానికి రాజీనామా చేసి ఎన్నికలలో పోటీ చేస్తే ఓడిపోయాను. అయితే ఎన్.టి రామారావు నన్ను పిలిచి జిల్లా అధ్యక్షునిగా బాధ్యతలు ఇచ్చారని, ఆ తర్వాత 1994ఎన్నికలలో ఎమ్మెల్యే గా పోటీ చేయమన్నారు. స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ ప్రజలు నేను ఎవరో తెలియకున్నా 44వేల ఓట్ల మెజారిటీతో గెలిపించారాని తెలిపారు. ఒకరకంగా నా తల్లిదండ్రులు నాకు జన్మనిస్తే రాజకీయ జన్మనిచ్చింది మాత్రం స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ ప్రజలేనని అన్నారు. ఎమ్మెల్యే గా ఎన్నికైన వెంటనే మంత్రిగా అవకాశం కల్పించారాని తెలిపారు. ఆనాటి నుండి ఈనాటి వరకు వెనక్కి ఎన్ని అవమానాలు, ఆరోపణలు, విమర్శలు ఎదురైనా వెనక్కి తిరిగి చూడలేదని తెలిపారు. వచ్చిన అవకాశాన్ని ఉపయోగించుకొని ప్రజలకు సేవ చెస్తూ నీతి నిజాయితీగా ఉన్నానే తప్ప అవినీతికి పాల్పడలేదని అన్నారు. నిజాయితీగా ఉంటూ ప్రజలకు సేవ చేయడం వల్లనే నాకు గుర్తింపు వచ్చిందని తెలిపారు.

ఎన్.టీ రామారావు, చంద్రబాబు, చంద్రశేఖర్ రావు, ఇప్పుడు రేవంత్ రెడ్డి అందరూ ముఖ్యమంత్రులు నాకు గౌరవం ఇచ్చారని, పిలిచి పదవులు ఇచ్చారని అన్నారు. దానికి కారణం నా నిజాయితీ మాత్రమే అని తెలిపారు. 2023ఎన్నికలలో రాష్ట్రంలో కాంగ్రెస్ గాలి ఉన్నప్పటికీ నా మీద నమ్మకంతో స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ ప్రజలు నన్ను గెలిపించారాని అన్నారు. స్వయంగా ముఖ్యమంత్రి కాంగ్రెస్ పార్టీలోకి రావాలని కొరరాని, నియోజకవర్గ ప్రజలకు ఇచ్చిన హామీలు నిలబెట్టుకోవడానికి మీ అందరి అభప్రాయం మేరకు కాంగ్రెస్ పార్టీలో చేరానని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థిగా డాక్టర్ కడియం కావ్య ఘన విజయం సాధించారాని తెలిపారు. ఎలాంటి రాజకీయ నేపథ్యం లేకుండా నేను ఎమ్మెల్యేగా నా కూతురు ఎంపీగా గెలవడం మాములు విషయం కాదని ఇది ఒక చరిత్ర అని అన్నారు. తాను రాజకీయాలలో ఉన్నన్ని రోజులు తప్పు చేయనని అన్నారు. రాజకీయాలలో ఉన్నప్పుడు ప్రజల వెంట ఉండాలి, ప్రజలకు సేవ చేయాలి అప్పుడే మనకు ప్రజలలో గుర్తింపు వస్తుందని దానికి నిదర్శనం నేనే నని చెప్పారు. నాకున్న ఏకైక ద్యాస, ఏకైక లక్ష్యం నియోజకవర్గ అభివృద్ధి మాత్రమేనని స్పష్టం చేశారు.

నా పుట్టినరోజు సందర్భంగా నాకు ప్రత్యక్షంగా, పరోక్షంగా శుభాకాంక్షలు తెలిపిన ప్రతీ ఒక్కరికి, గత 30ఏళ్లుగా నా వెంట ఉంటూ నాకు అండగా నిలిచిన నియోజకవర్గ ప్రజలకు పేరు పేరునా కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, పార్టీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

## కాజీపేట లో ఘనంగా వైయస్ రాజశేఖర్ రెడ్డి జయంతి

**కాజీపేట తెలంగాణ ముచ్చట్లు**

మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి జయంతి ఉత్సవాలను మంగళవారం కాజీపేటలో ఘనంగా నిర్వహించారు. 62వ డివిజన్ కార్పొరేటర్ జక్కుల రవీందర్ యాదవ్ ఆధ్వర్యంలో కాజీపేటలోని చౌరస్తాలో రాజ శేఖర్ రెడ్డి చిత్రపటానికి పలువురు పూలమాలలు వేశారు. ఈ సందర్భంగా రవీందర్ యాదవ్ మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి రాజశేఖర్ రెడ్డి రాష్ట్రానికి ఎనలేని సేవలు అందించారని కొనియాడారు. ఆయన 108 ,104 ,ఆరోగ్యశ్రీ, రియంబర్స్మెంట్ ,రైతులకు రుణమాఫీ, ఉచిత కరెంట్ వంటి సేవలందించి బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి గా నిలచా రని పేర్కొన్నారు. ఆయన ఆశయాలను ముందుకు కొనసాగించాలని కార్యకర్తలకు సూచించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ విజయశ్రీ రజాలి లతోపాటు కాంగ్రెస్ నాయకులు సీరిల్ లారెన్స్, మెరుగు రాజయ్య, అరురి సాంబయ్య, దొంగల కుమార్ ,జయకర్ ,అజ్గర్, దువ్వరాజులు, కుమ్మరి నాగరాజు ,మహిళా నాయకురాలు లలిత, రజియా, స్వరూప, శ్రీనివాస్ , సిలివేరు మల్లికార్జున్, ఇమ్మడి రవి, గబ్బేటఎల్లేష్ లతోపాటు తదితరులు పాల్గొన్నారు.


కడిపికొండ లో జరిగిన కార్యక్రమంలో పాల్గొన్న కాంగ్రెస్ నాయకులు

**కడిపికొండ లో...**

కాజీపేట మండలం కడిపికొండ గ్రామంలో గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కట్కూరి రమేష్ ఆధ్వర్యంలో మాజీ ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించి న అనంతరం పండ్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు నర్మట్ట వెంకటరమణ గౌడ్ డివిజన్ అధ్యక్షుడు సదానందం గౌడ్ మాజీ పిఎసిఎస్ వైస్ చైర్మన్ గంగుల శ్రీనివాసరెడ్డి, మాజీ కార్పొరేటర్ బస్కే శ్రీలేఖ కృష్ణ ,కర్ర హరీష్ రెడ్డి, జిల్లా యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి కట్కూరి రేవంత్ కాంగ్రెస్ నాయకులు అబ్దుల్, భాస్కర్ రవి వర్ధన్నపేట యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు బస్కే ప్రణయ్, నాగపురి రాజయ్య గౌడ్, నర్మెట్ట సుధాకర్ గౌడ్, బత్తిని విజ్ఞ గిరి గౌడ్ దామెరుపుల కోటేశ్వర్, పైడిపాల శ్రీనివాస్ లదెళ్ల కుమార్ నరమెట్ట వేణుగోపాల్ గౌడ్ బుర్ర మధు గౌడ్ డాక్టర్ శ్రీనివాస్ బుర్ర ప్రభాకర్ గౌడ్ బైరి స్వామి గౌడ్ లతోపాటు కాంగ్రెస్ నాయకులు అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

## న్యాయశాస్త్రంలో మూడు బంగారు పతకాలు కైవసం చేసుకున్న గారపాటి సూర్యనారాయణ!

- **కాకతీయ యూనివర్సిటీ 23 వ స్నాతకోత్సవంలో అరుదైన గౌరవం.**

**సత్తుపల్లి, ఆర్ సి, తెలంగాణ ముచ్చట్లు:**

దమ్మపేట మండలం, మందలపల్లి గ్రామ ముద్దుబిడ్డ అభివృద్ధి ప్రదాత భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మాజీ దిశ కమిటీ సభ్యులు, ఫీడ్ ద నీడ్ స్వచ్ఛంద సేవ సంస్థ చైర్మన్, గారపాటి సూర్యనారాయణ న్యాయశాస్త్రంలో అద్భుత విజయం సాధించారు. ఆయన 2020 సంవత్సరానికి గాను కాకతీయ యూనివర్సిటీ టాపర్ గా నిలవడంతో పాటు మూడు బంగారు పతకాలు గోల్డ్ మెడల్స్ కైవసం చేసుకున్నారు. ఈ పతకాలను తెలంగాణ రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ స్వయంగా అందజేశారు.

ఈ సందర్భంగా గారపాటి సూర్యనారాయణ స్పందిస్తూ, ఒకేసారి మూడు బంగారు పతకాలు అందుకోవడం నాకు అత్యంత ఆనందాన్ని కలిగిస్తోంది అని, న్యాయశాస్త్రం పై ఉన్న మక్కువే ఈ విజయానికి కారణం అని ఇప్పటికే ఎం సి ఏ. ఎం ఎస్ సి. ఎలక్ట్రానిక్స్. ఎం టెక్. కంప్యూటర్స్. పూర్తిచేశాను అని తెలిపారు. తరువాత న్యాయశాస్త్రం పట్ల అభిరుచి కారణంగా ఎల్ ఎల్ ఎం పూర్తి చేశాను, త్వరలోనే న్యాయశాస్త్రంలో డాక్టరేట్ కూడా పూర్తి చేయనున్నాను అని తెలిపారు.

సూర్యనారాయణ సాధించిన ఈ ఘనత పై పలువురు ప్రముఖులు హర్షం వ్యక్తం చేశారు. మాజీ ఎంపీ నామా నాగేశ్వరరావు, ఎంఎల్సి తాతా మధు, అశ్వారావుపేట స్థానిక ఎమ్మెల్యే జారే ఆదినారాయణ, న్యాయవేత్తలు, విద్యావేత్తలు అభినందనలు తెలిపారు. ఉమ్మడి ఖమ్మం జిల్లా నుంచి న్యాయశాస్త్రంలో యూనివర్సిటీ టాపర్ గా నిలవడంతో




పాటు ఒకేసారి మూడు బంగారు పతకాలు సాధించడం గర్వకారణం. యువతకు ఆదర్శంగా నిలుస్తున్న గారపాటి సూర్యనారాయణ మరింత ఉన్నత స్థాయికి ఎదగాలి అని ఆకాంక్షించారు.

ఈ కార్యక్రమం లో యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ ప్రతాపరెడ్డి ముఖ్య అతిథిగా ఐ ఐ సి టి డైరెక్టర్ శాంతిశ్వరూప్ భట్నాగర్ అవార్డ్ గ్రహీత డి శ్రీనివాస రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన ఇందిరమ్మ ఇండ్ల లబ్దిదారుల సంఖ్య పెంచాలి

- **మునగాల బాలురాజు కేవీపీస్ జిల్లా ఉపాధ్యక్షులు**

**వనపర్తి,తెలంగాణ ముచ్చట్లు:**




అర్హత కలిగిన వారందరికి ఇండ్లు ఇవ్వాలని కోరుతు అడ్డాకుల తహసీల్దారు కు వినతి పత్రం అందించిన కేవీపీస్ నాయకులు. రాష్ట్ర ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఎన్నికల వాగ్దానాలను అమలు చేయడాన్ని కేవీపీస్ స్వాగతం పలుకుతున్నది. అదే సందర్భంగా అర్హులను ఎంపిక చేసే సందర్భంగా ప్రభుత్వం ప్రకటించిన నిభందనలను పాటించ వలసిందిగా కోరుచున్నాము. అడ్డాకుల మండల కేంద్రంలో 46 ఇందిరమ్మ ఇండ్లు మంజూరుకాగా, అందులో దళితులకు కేవలం 4 మాత్రమే వచ్చాయి.

ప్రభుత్వం ప్రకటించినా నిబంధనల ప్రకారం, కేవలం మండల కేంద్రంలోనే 30 మందికి పైగా ఉన్నారు. అదేవిధంగా మండలంలోని 16 గ్రామాల పరిస్థితి. కావున రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మాకంగా ప్రకటించిన ఇందిరమ్మ ఇండ్ల పథకం అర్హత కలిగిన పేదలకు అందే విధంగా చూడాలని కోరుచున్నాము. ఈ కార్యక్రమంలో కేవీపీస్ జిల్లా అధ్యక్షులు మల్లెల మాణిక్య రాజు, సీఐటీయూ కిల్లి గోపాల్, ,జిల్లా ఉపాధ్యక్షులు మునగల శెట్టి బాలరాజు, జిల్లా నాయకులు మనోహర్, మండల నాయకులు పాతిరి నాగవర్ధన్, మునగల శ్రీకాంత్, శాఖాపూర్ చెన్నకేశవులు, ఆంజనేయులు, గుడిబండ శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## నేడు సార్వత్రిక సమ్మె జయప్రదం చేయండి

- **సీఐటీయు జిల్లా అధ్యక్షులు రాపర్తి రాజు పిలుపు**

**స్టేషన్ ఘనపూర్ తెలంగాణ ముచ్చట్లు,**




స్టేషన్ ఘనాపూర్ కేంద్ర ప్రభుత్వం అవలంబించే కార్మిక వ్యతిరేక విధానాలను నిరసిస్తూ, లేబర్ కోడ్ ల రద్దును కోరుతూ జులై 9న దేశ వ్యాప్తంగా జరిగే సార్వత్రిక సమ్మెలో అన్నిరంగాల కార్మికవర్గం పాల్గొని జయప్రదం చేయాలని సీఐటీయు జనగామ జిల్లా అధ్యక్షులు కామ్రేడ్ రాపర్తి రాజు కార్మికులకు పిలుపునిచ్చారు. మంగళవారం రోజున ఘనపూర్ మండల కేంద్రంలో సీఐటీయు కార్యాలయంలో జూలై 9న జరిగే సార్వత్రిక సమ్మె జయప్రదం కోసం సిఐటియు ప్రజాసంఘాల సన్నాహక సమావేశం సిఐటియు మండల కార్యదర్శి కామ్రేడ్ కొడపాక యాకయ్య అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా రాపర్తి రాజు మాట్లాడుతూ కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం కార్పొరేట్ల ప్రయోజనం కోసం గతంలో పోరాడి సాధించుకున్న 29 చట్టాలను రద్దు చేసి వాటికి బదులుగా కార్మికులను మోసగిస్తూ 4లేబర్ కోడ్ లను తీసుకొస్తున్నారు. కనీస వేతనం, సంఘం పెట్టుకునే హక్కు, సమ్మె హక్కు కాలరాయబడ్డాయి. 8గంటల పనిని 12గంటలకు పెంచి కార్మికులను శ్రమ దోపిడీకి గురి చేస్తున్నారు దేశ ఆర్థిక వ్యవస్థకు మూలస్తంబంగా ఉన్న ప్రభుత్వ రంగ సంస్థలను ధ్వంసం చేస్తూ ప్రభుత్వ రంగంలో కార్మికొద్యమం మీద, కార్మిక ఐక్యత మీద దాడి చేస్తుంది. కులం, మతం, అస్తిత్వ భావజాలంతో కార్మికొద్యమం దెబ్బ తీయడానికి, రాజకీయ ప్రయోజనాలను కాపాడుకోవడానికి ప్రయత్నిస్తుంది. కావున కార్మిక ఐక్య పోరాటలను ఉదృతం చేస్తూ జాతీయ స్థాయిలో కార్మిక సంఘాలు ఇచ్చిన జులై 9 న దేశ వ్యాపిత సమ్మెను కార్మిక వర్గ కర్తవ్యంగా భావించి ప్రతీ కార్మికుడు సమ్మెలో పాల్గొనాలని పిలుపునిచ్చారు.

ఈ సమావేశంలో మత్స్య కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి మునిగల రమేష్, మున్సిపల్ యూనియన్ నాయకులు నీల శ్రీనివాస్, బోస్ రాజు, గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ నాయకులు జగన్నాథం, పెద్దులు, భవన కార్మికరంగం యూనియన్ నాయకులు ఆమరాజపు బాబు, సర్వర్, బాస్కుల వెంకటేష్ ,టైల్స్ రంగం యూనియన్ నాయకులు గాదె స్వామి, ఎలక్ట్రికల్ యూనియన్ నాయకుడు నీల అనిల్, ఆటో యూనియన్ నాయకులు బొంకురి రామచంద్రు, హమాలి యూనియన్ నాయకులు వెలిశాల రాజు, మిషన్ భగీరథ యూనియన్ లింగనబోయిన శ్రీకాంత్, రజక సంఘం మండల కార్యదర్శి పొలాసు పద్మాకర్ తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ TELANGANA MUCHATLU ముచ్చట్లు
ఎడిటర్ : బొల్లెపాక రాజేష్
తెలుగు దిన పత్రిక

# తాటికాయల గ్రామంలో ఘనంగా కడియం జన్మదిన వేడుకలు


**ధర్మసాగర్,తెలంగాణ ముచ్చట్లు:**

స్టేషన్ ఘన్పూర్ నియోజకవర్గ శాసనసభ్యులు, మాజీ ఉప ముఖ్యమంత్రి కడియం శ్రీహరి జన్మదిన వేడుకలు ధర్మసాగర్ మండలంలోని తాటికాయల గ్రామంలో ఘనంగా నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు బాస్క రవీందర్ యాదవ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో పార్టీ కార్యకర్తలు, కడియం అభిమానుల మధ్య మధ్య కేక్ కట్ చేసి, అరటి పండ్లు పంపిణీ చేశారు.

ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మండల సమన్వయకర్త, మాజీ సర్పంచ్ పెసరు రమేష్, గ్రామ శాఖ అధ్యక్షుడు భాస్క రవీందర్ యాదవ్ మాట్లాడుతూ కడియం శ్రీహరి నాయకత్వంలో స్టేషన్ ఘన్పూర్ నియోజకవర్గం అభివృద్ధి పథంలో ముందుకు దూసుకెళ్తుందని కొనియాడారు. ఆయన ప్రజాసేవ, పరిపాలన అనుభవం ప్రతీ పల్లెకు, ప్రతీ ఇంటికి చేరుతుందన్నారు. నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో క్షేమంగా ఉండాలని ఆకాంక్షించారు.

ఈ కార్యక్రమంలో మాజీ ఉప సర్పంచ్ బొల్లెపాక అన్నపూర్ణ కుమార్, గ్రామ శాఖ సెక్రటరీ శివకృష్ణ, సీనియర్ నాయకులు కనుకటి యాదగిరి, తొట్టె సదయ్య, చెల్లోజు రాజు, పెసరు బొందయ్య, నీల రమేష్, యూత్ అధ్యక్షుడు పట్ల మహేష్, నల్ల మొగిలి, చెరుకు రమేష్, నల్ల అశోక్, పెసరు శ్రీనివాస్, పెసరు కుమార్, పట్ల యాకుబ్, బొల్లెపాక ప్రవీణ్, పట్ల నర్సయ్య తదితరులు పాల్గొన్నారు. గ్రామస్తులు పెద్ద సంఖ్యలో హాజరై వేడుకలను విజయవంతంగా నిర్వహించారు.







# బాధిత కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే

**వనపర్తి,తెలంగాణ ముచ్చట్లు:**

పెద్దమందడి మండల కేంద్రానికి చెందిన వెల్డింగ్ కృష్ణయ్య సోమవారం రాత్రి జాతీయ రహదారిపై జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు.విషయం తెలుసుకున్న వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి మంగళవారం బాధిత కుటుంబాన్ని పరామర్శించారు.మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.ప్రమాదానికి గల కారణాలను స్థానిక ఎస్సై శివకుమార్తో వాడికి తెలుసుకున్నారు.మృతుడి కుటుంబానికి తాను ఎల్లవేళలా అండగా ఉంటానని భరోసా కల్పించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే తక్షణ సహాయంగా పది వేల రూపాయలను కుటుంబ సభ్యులకి అందజేశారు. కార్యక్రమంలో వనపర్తి మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ రామకృష్ణారెడ్డి, మండల మాజీ జెడ్పిటిసి సభ్యులు కొమ్ము వెంకటస్వామి, మాజీ ఎంపీపీ రఘు ప్రసాద్, మండల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# పారిశుధ్య కార్మికులతో కలిసి సహపంక్తి భోజనం చేసిన మట్టా రాగమయి!

**సత్తుపల్లి, తెలంగాణ ముచ్చట్లు:**

మాజీ ముఖ్య మంత్రి, దివంగత నేత, స్వర్గీయ వై ఎస్ రాజశేఖర్ రెడ్డి జయంతి సందర్భంగా సత్తుపల్లి పట్టణ కాంగ్రెస్ నాయకులు కమల్ పాషా ఆధ్వర్యంలో సత్తుపల్లి మున్సిపల్ ఆఫీస్ ప్రాంగణంలో నిర్వహించిన కార్యక్రమం లో పాల్గొని, మున్సిపల్ పారిశుధ్య కార్మికులతో కలిసి భోజనం చేసిన సత్తుపల్లి నియోజకవర్గం శాసనసభ్యులు డాక్టర్ మట్టా రాగమయి, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్. అలాగే పారిశుధ్య కార్మికులతో కాసేపు సరదాగా వారితో గడుపుతూ, వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. పారిశుధ్య కార్మికులు రోజు చేసే శ్రమ వల్లనే మనం అందరం ఈ మున్సిపల్ పట్టణంలో ఆరోగ్యంగా, పరిశుభ్రం గా ఉండగలుగుతున్నాము అని తెలిపారు. మనం ఎవ్వరం నిద్ర లేవక ముందే పారిశుధ్య కార్మికులు తెల్లవారుజాము నుండే వారి పనులు మొదలు పెడతారు అని





తెలిపారు. వారి జీతబత్యాలు పెరిగే విధంగా తగు ప్రణాళికలు, చర్యలు తీసుకుంటాము అని కార్మికులకు భరోసా అందించారు.

సత్తుపల్లి మున్సిపల్ ఉద్యోగుల, కార్మికుల కష్ట, సుఖాల్లో తోడుగా ఉంటాము అని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో ఉద్యోగులకు, కార్మికుల కు అండగా తోడుగా ఉంటాము అని తెలిపారు. ఈ కార్యక్రమంలో సత్తుపల్లి మున్సిపల్ కమిషనర్ నరసింహ, సత్తుపల్లి చైర్మన్ దోమ ఆనంద్ బాబు, మాజీ వైస్ చైర్మన్ సుజాల రాణి, సత్తుపల్లి పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గాదె చెన్నారావు, సీనియర్ నాయకులు చల్లగుళ్ల నరసింహరావు, కమల్ పాషా, సత్తుపల్లి పట్టణ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు,మహిళా, యూత్, ఎన్ఎస్ యుఐ నాయకులు, మున్సిపల్ ఉద్యోగులు, పారిశుధ్య కార్మికులు, అభిమానులు పాల్గొన్నారు.



# మృతురాలి కుటుంబానికి ఆర్థిక సాయం అందచేసిన బిఆర్ఎస్ యువ నాయకులు ఎర్వ సాయి యాదవ్

**వనపర్తి, తెలంగాణ ముచ్చట్లు:**

వనపర్తి జిల్లా వనపర్తి మండల పరిధిలోని అప్పయిాపల్లి కీర్వతాండకు చెందిన లావుడియా శ్యామల మృతి చెందడం జరిగింది.తాండ వాసుల ద్వారా విషయం తెలుసుకున్న మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి ఆదేశం మేరకు బిఆర్ఎస్ పార్టీ యువ నాయకులు ఏర్వ సాయి యాదవ్ మంగళవారం శ్యామల మృతి దేహానికి నివాళులర్పించి కుటుంబాన్ని ఓదార్చి మనోధైర్యం కల్పించి, కుటుంబానికి 5000/రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు. మృతురాలి కుటుంబానికి బి ఆర్ ఎస్ పార్టీ అండగా ఉంటుందని హామీ ఇవ్వడం జరిగింది. ఎర్వ సాయి సాయి యాదవ్ తో పాటు పార్టీ నాయకులు, కార్యకర్తలు గ్రామస్తులు, అభిమానులు తదితరులు ఉన్నారు.

# జులై 9న జరిగే సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయండి

- **తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం వనపర్తి జిల్లా కమిటీ పిలుపు**

**వనపర్తి ,తెలంగాణ ముచ్చట్లు:**

దేశవ్యాప్తంగా జూలై 9న జరిగే సార్వత్రిక సమ్మె లో వ్యవసాయ కార్మికులు పాల్గొని విజయవంతం చేయాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక వనపర్తి జిల్లా కమిటీ పిలుపునిచ్చింది.మంగళవారం సిఐటియు కార్యాలయంలో జరిగిన తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా విస్తృత సమావేశంలో అధ్యక్షులు, ఉపాధ్యక్షులు మరియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్ రాజు, ఎం వెంకటయ్య, ఎం ఆంజనేయులు మాట్లాడుతూ.. వ్యవసాయ కూలీలను కోరారు.భారత దేశంలో నరేంద్ర మోడీ ప్రభుత్వం వ్యవసాయ కూలీలకు ఉపాధి నిచ్చే జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టానికి తూట్లు పొడుస్తూ నిధులను కేటాయింపులు తగ్గింపు చేస్తూ ఉపాధిని ఎత్తివేసే కుట్ర చేస్తా ఉన్నారు.మరోపక్క నిత్యవసర వస్తువుల ధరలను విపరీతంగా పెంచుతూ, పెరుగుతున్న ధరలకు అనుగుణంగా వ్యవసాయ కూలీలకు కూలీల పెంపు సవరణలు కూడా



మూలకు నెట్టేశారు.వ్యవసాయ కూలీలకు సమగ్రమైన కూలి చట్టాన్ని తీసుకురావడం లేదు.

కాబట్టి జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని రక్షించడానికి కోసం మరియు కూలీలకు సమగ్ర కూలి చట్టం చేయాలని, పెరుగుతున్న నిత్యవసర వస్తువుల ధరలు తగ్గించాలని మరియు నాలుగు లేబర్ కోడ్ లను రద్దు చేయాలని, రైతు చేతుల భూమి లేకుండా తిరిగి 4 నల్ల రైతు చట్టాలు తీసుకు రావాలని మోడీ ప్రభుత్వం కుటిల యత్నాలను భగ్నం చేయడానికి కార్మికులు, రైతులు, కూలీలు గ్రామం, మండల, పట్టణాల కేంద్రాలలో జరగబోయే సమ్మెలో పాల్గొని విజయవంతం చేయాలని కోరుతున్నాము.



# మృతుడికి నివాళులు అర్పించి, కుటుంబ సభ్యులను పరామర్శించిన మాజీ మంత్రి

**వనపర్తి,తెలంగాణ ముచ్చట్లు:**

పెద్దమందడి మండలం, పామిరెడ్డిపల్లి తండా కు చెందిన మేఘవత్ రాములు నాయక్, నిన్న ఆకస్మికంగా మరణించడం జరిగింది. ఇట్టి విషయం తెలుసుకున్న మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి మంగళవారం వారి నివాసానికి వెళ్లి భౌతిక కాయానికి పూలమాల వేసి నివాళులు అర్పించి వారి ఆత్మకు శాంతి చేకూరాలని, వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేసి, మనోధైర్యాని కల్పించారు. మాజీ మంత్రి వెంట మాజీ ఎంపీపీ కృష్ణ నాయక్, పిణ్య నాయక్, మన్యపు రెడ్డి, చికరు చెట్టు తాండ ఉపసర్పంచ్ రమేష్, ముందర తాండ రమేష్, చిన్న, గోవింద్ ,రమేష్ నాయక్, మాన్యం గౌడ్, తదితరులు పాలుగోన్నారు.



# పాఠశాల విద్యార్థులకు ఉచిత బ్యాగులు పంపిణీ

- **స్నేహ ఫౌండేషన్ టీం సభ్యులు**

**వనపర్తి, తెలంగాణ ముచ్చట్లు:**

పెద్దమందడి మండలం మదిగట్ల, మోజర్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు స్నేహ ఫౌండేషన్ ఆధ్వర్యంలో విద్యార్థులకు స్కూల్ బ్యాగులు, నోట్ పుస్తకాలు పంపిణీ చేశారు.ప్రతి సంవత్సరం ప్రభుత్వ పాఠశాలకు స్నేహ ఫౌండేషన్ అందిస్తున్న నేపథ్యంలో మంగళవారం విద్యార్థులకు స్కూల్ బ్యాగ్స్, నోట్ పుస్తకాలు పంపిణీ చేయడం ప్రతి సంవత్సరం పేద విద్యార్థులకు స్నేహ ఫౌండేషన్ అందించే సహకారం మరువలేనిది అని పాఠశాల ప్రధానోపాధ్యాయులు వరప్రసాదరావు అన్నారు. ఇలాంటి సహకారంతో విద్యార్థులు మరింత చదువులపై శ్రద్ధ వహించే అవకాశం ఉంటుందని అన్నారు. విద్యార్థులు చదువుల పై దృష్టి సారించి గొప్పగా ఎదగాలని స్నేహ ఫౌండేషన్ కోరుకుంటుందని పౌండేషన్ టీం సభ్యులు అన్నారు.ఈ కార్యక్రమంలో స్నేహ ఫౌండేషన్ టీం సభ్యులు ప్రశాంత్ రెడ్డి, శశిధర్ రెడ్డి, రాహుల్ రెడ్డి, మాన్తీష్ రెడ్డి, పాఠశాల గెజిటల్ ప్రధానోపాధ్యాయులు ఎస్ వరప్రసాదరావు, ఉపాధ్యాయులు పి వెంకటస్వామి, గద్వాల కృష్ణ, పుల్లయ్య, మధుసూదన్,ఎన్ వెంకటస్వామి, ఏ వెంకటస్వామి, చిన్నారెడ్డి, కృష్ణవేణి తదితరులు పాల్గొన్నారు.



# సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను పంపిణి చేసిన ఎమ్మెల్యే

**వనపర్తి, తెలంగాణ ముచ్చట్లు:**

పెద్దమందడి మండలం పామిరెడ్డి పల్లి గ్రామానికి చెందిన బాధితులకు వనపర్తి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే మేఘారెడ్డి సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను పంపిణీ చేశారు. మంగళవారం వనపర్తి ఎమ్మెల్యే క్యాంపు ఆఫీసులో ఏర్పాటు చేసిన చెక్కుల పంపిణి కార్యక్రమం లో పామి రెడ్డి పల్లి గ్రామ బాధితులు నిర్మలమ్మ , బాలస్వామి 35000,సాయన్న ,నాగన్న 9000,ఆగమ్మ , మల్లయ్య 25000

మొత్తం 69000 రూపాయల చెక్కులను పంపిణి చేయడం జరిగింది .ఇట్టి కార్యక్రమం లో వనపర్తి మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ రామకృష్ణారెడ్డి, పెద్దమందడి మాజీ ఎంపీపీ రఘు ప్రసాద్, సీనియర్ నాయకులు డిఎస్ మహేష్, గ్రామ స్థానిక కాంగ్రెస్ నాయకులు మధిర శ్రీశైలం, వెంకటేశ్వర రెడ్డి, పానుగంటి ఎల్లయ, పానుగంటి వెంకటయ్య, సింహచలం తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు చదువు, ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలి...

- **అదనపు కలెక్టర్ శ్రీనివాస రెడ్డి**

**ఖమ్మం బ్యూరో చీఫ్, తెలంగాణ ముచ్చట్లు:**

విద్యార్థులు చదువు, ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి అన్నారు. అదనపు కలెక్టర్, పెనుబల్లి మండలంలోని తెలంగాణ సాంఘిక సంక్షేమ శాఖ రెసిడెన్షియల్ పాఠశాలను మంగళవారం తనిఖీ చేశారు.

ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస్ రెడ్డి రెసిడెన్షియల్ పాఠశాలలో డార్మెటరీ రూమ్, కిచెన్, పాఠశాలను పరిశీలించారు. విద్యార్థులతో కలిసి ఉపాధ్యాయులు బోధించిన పాఠాలను విన్నారు. విద్యార్థులతో అదనపు కలెక్టర్ ఇంటరాక్ట్ అయ్యారు. విద్య బోధన ఎలా జరుగుతుంది, హాస్టల్ లో భోజనం నాణ్యత, వసతులు ఉన్నాయా, పారిశుధ్యం ఎలా ఉంది, యూనిఫామ్, పాఠ్యపుస్తకాలు అందాయా వంటి అంశాలను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులు ప్రభుత్వం అందిస్తున్న సదుపాయాలను వినియోగించుకుంటూ బాగా చదువుకోవాలని, విద్య ద్వారా జీవితంలో



మంచి మార్పులు సాధ్యం అవుతాయని, గొప్ప స్థాయికి చేరుకునేందుకు అవకాశం లభిస్తుందని అన్నారు. విద్యార్థులు నాణ్యమైన ఆహారాన్ని స్వీకరించాలని, ప్రతిరోజు కొంత క్రీడలు వ్యాయామం కొరకు సమయం కేటాయించాలని, ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని అదనపు కలెక్టర్ సూచించారు. ఈ పర్యటనలో అదనపు కలెక్టర్ వెంట రెసిడెన్షియల్ పాఠశాల ప్రిన్సిపాల్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



# నగరంలో చేపట్టిన రోడ్డు నిర్మాణ పనులను సకాలంలో పూర్తి చేయాలి...

◆ **రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత జౌళి శాఖల మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వర రావు**

**ఖమ్మం బ్యూరో చీఫ్, తెలంగాణ ముచ్చట్లు:**

నగరంలో చేపట్టిన రోడ్డు నిర్మాణ పనులను సకాలంలో పూర్తి చేయాలని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత జౌళి శాఖల మంత్రి వర్యులు తుమ్మల నాగేశ్వర రావు అన్నారు.

మంత్రివర్యులు, మంగళవారం ఖమ్మం మునిసిపల్ కార్పొరేషన్ పరిధి 15వ డివిజన్ లో మునిసిపల్ సాధారణ నిధులు రూ. 23.75 లక్షలతో కాకతీయ హిల్స్ నుండి మెయిన్ రోడ్డు వరకు నిర్మించనున్న బి.టి. రోడ్డు నిర్మాణ పనులకు, రూ. 24.5 లక్షలతో జి ఆర్ఆర్ శ్రీనివాసం నుండి పుట్టకోట బి.టి. రోడ్డు వరకు నిర్మించనున్న బి.టి. రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూ నగరంలో చేపట్టిన రోడ్డు నిర్మాణ పనులు నాణ్యతతో సకాలంలో పూర్తి చేయాలని తెలిపారు. ఖమ్మం నగరాన్ని సుందరంగా తీర్చిదిద్దేందుకు ప్రజలంతా తమ వంతు సహకారం అందించాలని, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, మొక్కలు పెద్ద ఎత్తున నాటి, వాటి సంరక్షణకు చర్యలు తీసుకోవాలని అన్నారు. కాలనీలో ఉన్న నీటి సరఫరా సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని మంత్రి సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, నగర మేయర్ పునుకొల్లు నీరజ, మునిసిపల్ కార్పొరేషన్ కమీషనర్ అభిషేక్ అగస్త్య, మార్కెట్ కమిటీ చైర్మన్ హన్మంత రావు, 15వ డివిజన్ కార్పొరేటర్ రావూరి కరుణ సైదుబాబు, కార్పొరేటర్లు, ప్రజాప్రతినిధులు, ఖమ్మం ఆర్డీఓ నరసింహా రావు, ఖమ్మం అర్బన్ తహసిల్దార్ సైదులు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.







## జిల్లా ఎస్పీని కలిసిన డి వి ఎం సి సభ్యులు

**వనపర్తి, తెలంగాణ ముచ్చట్లు:**

జిల్లా ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యులు వనపర్తి జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ ను మర్యాదపూర్వకంగా కలిశారు. మంగళవారం కమీటీ తరఫున వారిని కలిసి పరిచయ కార్యక్రమాలతో పాటు ఎస్సీ ఎస్టీ సంబంధించిన కేసులు పై మరియు వారికి ఆర్థిక స్వలంబన, యువత విద్యపై ఆకర్షించే విధంగా కార్యక్రమాలను కొనసాగించాలని ఎస్పీ సభ్యులను కోరారు. ఈ కార్యక్రమంలో కమీటీ సభ్యులు దారం పోగు వెంకటేష్, కే వెంకట్ గౌడ్, ఎడవల్లి వీరప్ప, విశ్వం బాబు, చిన్నమ్మ థామస్, ఖామూర్ రెహమాన్, పాల్గొన్నారు.

# బీసీ రిజర్వేషన్ల కోసం జూలై 17న రైల్ రోకో

◆ **ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత**

**హైదరాబాద్, తెలంగాణ ముచ్చట్లు:**

బీసీలకు రాజ్యాంగపరమైన రిజర్వేషన్ల అమలుకు కేంద్ర ప్రభుత్వం ఆమోదం తెలిపే వరకు పోరాటం కొనసాగుతుందంటూ బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత ప్రకటించారు. జూలై 17న ఢిల్లీలో రైల్ రోకో కార్యక్రమం నిర్వహించనున్నట్లు తెలిపారు. బీసీ రిజర్వేషన్లపై ఇప్పటి వరకు పట్టించుకోని కేంద్ర ప్రభుత్వానికి గుణపాఠం చెప్పాల్సిన సమయం ఆసన్నమైందని వ్యాఖ్యానించారు.

తెలంగాణ ప్రభుత్వం బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల నిమిత్తం అసెంబ్లీ, కౌన్సిల్‌లో బీసీ బిల్లు ఆమోదించినట్టు గుర్తు చేశారు. ప్రస్తుతం ఆ బిల్లు రాష్ట్రపతి ఆమోదానికి ఎదురుచూస్తుందని, ఇంత చారిత్రకమైన బిల్లును రాష్ట్రపతి తక్షణమే ఆమోదించాలని కోరారు.



తెలంగాణ రాష్ట్ర క్యాబినెట్ సమావేశం ఎల్లుండి జరగనుంది. ఆ సమావేశంలో బీసీ రిజర్వేషన్లపై జీవో పాస్ చేయాలని డిమాండ్ చేశారు. 243డి రాజ్యాంగ ప్రమాణం ప్రకారం స్థానిక సంస్థల ఎన్నికల కోసం రాష్ట్ర ప్రభుత్వం జీవో ఇవ్వవచ్చని తెలిపారు. బీసీ రిజర్వేషన్ల అంశంలో కేంద్రంపై ఒత్తిడి తెచ్చేందుకు రాహుల్ గాంధీ ముఖ్యమంత్రికి ఆదేశించాలన్నారు. సిఎం హైదరాబాద్ కంటే ఎక్కువ ఢిల్లీలోనే గడుపుతున్నారని విమర్శించారు. బీసీల హక్కుల కోసం గత 18 నెలలుగా ఉద్యమం కొనసాగుతోందని, ఇప్పుడు రైల్ రోకో ద్వారా కేంద్రానికి హెచ్చరిక పంపనున్నట్టు తెలిపారు.

"బీసీ బిడ్డగా ప్రధాని బీసీలకు న్యాయం చేయాల్సిన బాధ్యత ఉంది. గతంలో బీజేపీ కూడా బీసీ వ్యక్తిని ముఖ్యమంత్రిగా చేస్తామన్న మాట ఇచ్చింది. కానీ ఇప్పటివరకు పార్లమెంట్‌లో బిల్లును పాస్ చేయలేదు. చేయకపోతే ప్రజలు సమాధానం చెబుతారు" అని హెచ్చరించారు.

జాగృతి వేదికగా బీసీ రిజర్వేషన్ల కోసం ఉద్యమం జరుగుతుందని స్పష్టం చేశారు. గతంలో మహిళా బిల్లు కోసం జాగృతి వేదికగా పోరాటం చేసిన విషయాన్ని గుర్తు చేశారు. జాగృతి ఎప్పటికీ ఎన్నికల్లో పోటీ చేయదని, రాజకీయ పార్టీగా బీఆర్ఎస్ ఉన్నదని తెలిపారు. రైల్ రోకోకు మద్దతుగా రేపు అన్ని రాజకీయ పార్టీలకు లేఖలు రాసేందుకు సిద్ధమవుతున్నట్టు వెల్లడించారు. ఇకపై ఢిల్లీలో ఎవ్వరినీ కలవలేదని, పూర్తిగా రిజర్వేషన్ల కోసం ఉద్యమమే మిగిలిందని స్పష్టం చేశారు.



## విద్యార్థులకు ప్లేట్లు, వాటర్ బాటిళ్ల పంపిణీ

**ఘనపూర్, తెలంగాణ ముచ్చట్లు:**

ఘనపూర్ మండల కేంద్రంలోని భవిత కేంద్రంలో విద్యార్థులకు భోజనం చేసేందుకు ప్లేట్లు, తాగడానికి వాటర్ బాటిళ్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమాన్ని వరంగల్ పశ్చిమ నియోజకవర్గ ఇంచార్జి కొలిపాక సతీష్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో వైఎస్ రాజశేఖరరెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు రైతు రుణ మాఫీ, ఉచిత విద్యుత్, ఫీజు రీయింబర్స్‌మెంట్, రాజీవ్ ఆరోగ్యశ్రీ, 108 సేవలు, ఇందిరమ్మ ఇళ్లు వంటి అనేక సంక్షేమ పథకాలను అమలు చేసి ప్రజల గుండెల్లో స్థానం పొందారని తెలిపారు.

ఇప్పటికీ అదే మార్గదర్శకంతో స్థానిక ఎమ్మెల్యే కడియం శ్రీహరి రాష్ట్ర ప్రభుత్వం సహకారంతో నియోజకవర్గ అభివృద్ధిపై దృష్టి సారించారని తెలిపారు. ఇప్పటివరకు దాదాపు రూ.800 కోట్ల విలువైన అభివృద్ధి పనులు కొనసాగుతున్నాయని వివరించారు. అందులో భాగంగా ప్రభుత్వ డిగ్రీ కళాశాల, 100 పడకల ఆసుపత్రి, సమగ్ర పాఠశాల భవనం, రైతులకు కాలువల ద్వారా నీటి పంపిణీ, గ్రామీణ రహదారులు, కమ్యూనిటీ హాలులు, ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా అందిస్తున్న సహాయం వంటి పనులు ప్రాధాన్యత పొందుతున్నాయని చెప్పారు.

ఈ కార్యక్రమంలో ఎంఇఓ కొమురయ్య, ఎంఆర్‌సీసీ ఉపాధ్యాయుడు ప్రవీణ్, సిబ్బంది యాదగిరి, రాజు, రామతులసి, గట్టు కోటి, నక్క పాపయ్య, మామిడ్ల శ్రీనివాస్, దుబాయ్ ఎల్లయ్య, సునీత, జ్యోతి, జంపాల శ్రీకాంత్, శ్రీనివాస్, గట్టు సురేందర్, కేసోజు ప్రసాద్, తాళ్లపల్లి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెకు విద్యుత్ ఉద్యోగుల మద్దతు

◆ **జూలై 9న నిరసన కార్యక్రమం**

**వరంగల్, తెలంగాణ ముచ్చట్లు:**

కొత్తగా తీసుకొచ్చిన పారిశ్రామిక చట్టాల రద్దు కోసం జూలై 9న దేశవ్యాప్తంగా జరగబోయే సార్వత్రిక సమ్మెలో విద్యుత్ శాఖ ఉద్యోగులు, ఇంజినీర్లు పెద్దఎత్తున పాల్గొననున్నారు. ఈ సమ్మెను విజయం దిశగా తరలించేందుకు సమన్వయ సంఘం పిలుపునిచ్చింది. వరంగల్ మూడు నగరాల్లో విధులు బహిష్కరించి, మధ్యాహ్నం సమయంలో కార్పొరేట్ కార్యాలయం ఎదుట నిరసన కార్యక్రమం నిర్వహించనున్నట్లు ప్రకటించారు.

ఈ కార్యక్రమానికి జాక్ సమన్వయకర్త సౌమ్యా నాయక్, రాష్ట్ర సమన్వయాధ్యక్షుడు శ్రీధర్, రంగారావు, మహేందర్ రెడ్డి, సీఐటీయూసీ ప్రతినిధి ప్రభాకర్ రెడ్డి, మల్లికార్జున్, శ్రీరామ్ నాయక్, కుమార స్వామి తదితరులు హాజరుకానున్నారు.

**ప్రముఖ డిమాండ్లు:**

- పారిశ్రామిక చట్టాన్ని వెంటనే రద్దు చేయాలి
- నలుగు కార్మిక కోడ్‌లు రద్దు చేయాలి
- సమాన పనికి సమాన వేతనం కల్పించాలి
- ప్రభుత్వ రంగ సంస్థల, శాఖల ప్రైవేటీకరణ తక్షణం ఆపాలి
- విద్యుత్ సవరణ బిల్లు 2022ను ఉపసంహరించాలి
- విద్యుత్ ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా చర్యలు తీసుకోవాలి
- ముందస్తు చెల్లింపు మీటర్లు అమలు చేయకూడదు
- పాత పెన్షన్ పథకాన్ని పునరుద్ధరించాలి
- కొత్త పెన్షన్ పథకాలు రద్దు చేయాలి

ఈ నిరసన కార్యక్రమాన్ని జయప్రదం చేయాలంటూ సంస్థ అధ్యక్షుడు హార్జీ నాయక్, కార్యదర్శి శ్రీరామ్ నాయక్ కోరారు. వరంగల్ మూడు నగరాల్లోని ఉద్యోగులు కార్పొరేట్ కార్యాలయం ఎదుట, ఇతర జిల్లాలకు చెందినవారు తమ తమ జిల్లా ఉన్నత అధికారుల కార్యాలయాల ఎదుట మధ్యాహ్నం 12 గంటలకు పాల్గొనాలన్నారు.







## మద్యపానం చేసి డ్రైవింగ్ చేయకూడదు

◆ **ట్రాఫిక్ ఏసిపి శ్రీనివాసులు**

**ఖమ్మం బ్యూరో చీఫ్, తెలంగాణ ముచ్చట్లు:**

ప్రమాదాల నివారణకై విధి నిర్వహణ సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తల కోసం టీ.జీ.ఎస్.ఆర్టీసీ ఖమ్మం రీజియన్ పరిధిలో, ఉమ్మడి ఖమ్మం జిల్లా రీజనల్ మేనేజర్ ఆధ్వర్యంలో, డ్రైవర్లకు శిక్షణా తరగతులు ప్రారంభమయ్యాయి. ఇట్టి కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఖమ్మం ట్రాఫిక్ ఏసీపీ శ్రీనివాసులు హాజరై శిక్షణా కార్యక్రమం లో పాల్గొన్న ఉద్యోగులందరికీ మద్యపానం వలన జరిగే అనర్థాల గురించి సోదాహరణలతో వివరించారు. అదేవిధంగా, బ్రహ్మకుమారిస్ సిస్టర్స్ నుండి గీత ఇట్టి శిక్షణా కార్యక్రమానికి హాజరై, మానసిక ఒత్తిడులను ఎలా అధిగమించాలో అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో, డిప్యూటీ రీజనల్ మేనేజర్ మల్లయ్య, ఖమ్మం ఆర్టీసీ డిపో మేనేజర్ దినేష్ కుమార్, మణుగూరు డిపో మేనేజర్, శ్యాం సుందర్, పి జె డీ ఐ వినాయకరావు, డి ఐ సురేశ్ మరియు అధిక సంఖ్యలో డ్రైవర్లు పాల్గొన్నారు.

## అమృతోత్సవం!

అప్పుడు
దేవతలు
రాక్షసులు!

ఇప్పుడు
కార్పొరేట్లు
ప్రజలు!

ప్రజలంటే
శ్రమజీవులు
బుద్ధిజీవులు!

దేవదానవులు
సముద్రమథనంచేసి
అమృతం తీశారు!
ప్రజలు
దేశ మథనం చేసి
సంపదలు తీశారు!

అమృతం పంపకం
రాజకీయం చేసి
దేవతలు కొట్టేసారు!

సంపద పంపకం
రాజకీయం చేసి
కార్పొరేట్లుకొట్టేసారు!

అక్కడ
త్రిమూర్తులు
సూత్రధారులు!

ఇక్కడ
నాయకులు
సూత్రధారులు!

నా దేశం ఎప్పుడూ
పరాన్నభుక్కుల
అమృతోత్సవం!

-తమ్మినేని అక్కిరాజు
హైదరాబాద్



బుధవారం-09- జూలై 2025

తెలంగాణ ముచ్చట్లు
TELANGANA MUCHATLU
ఎడిటర్ : బొల్లెపాక రాజేష్
తెలుగు దిన పత్రిక

## "ఆధునిక అనాగరికుడు"

మారిపోతున్నావ్ ఓ మనిషి
మరలిపోతున్నావ్

మృగమానవ మూలాలకు
చేరువవుతున్నావ్

కరుణ తగ్గిన హృదయ శిలపై
స్వార్థ ఉలోతి
జీవ శూన్యపు చరిత లిపిగ
రాతియుగమైపు
బుద్ధి పెరగని వింతపశువులా
రంకెలేస్తున్నావ్

బ్రతుకు గెలుపుకై నీతి మరచి
సమర్థింపు శూలంతో
నిధుల వేటలో నీచమనిషిగా నిన్ను నువ్వే
ఓడిపోతున్నావ్

సంద్రమంత సమాజంలో
పలకరింపుల తీరమెరుగక
ఒంటరైన ఓటి నావలా
శోక సుడిలో మునిగిపోతున్నావ్

వంద ఏళ్ల జీవదాహంతో
ఆస్తులన్నీ వడిసిపడుతూ

అర్ధాంతర అనర్థాలకు ఎండమావిలా
మాయమవుతున్నవ్

మనిషి మనుగడ విలువలన్నీ
నేటి రోజున హాస్యమంటూ

మూత పడబోయే మానవ పరిశ్రమలో
క్రొత్త యంత్రంగా
మారబోతున్నావ్

మారిపోతున్నావ్ ఓ మనిషి మరలి
పోతున్నావ్
ఆధునిక అనాగరికుడిగా
మిగలబోతున్నావ్.



నేపా సంతోష్ అచ్యుత్ కుమార్, అసిస్టెంట్ ప్రొఫెసర్, కాళోజి ప్రతిభ పురస్కార గ్రహీత.8639442397.

## మహిళలపై మాట జారిన హైకోర్టు తీవ్ర ఆగ్రహం

- అసభ్యకర వ్యాఖ్యల కేసులో డీఎంకే నేత పొన్ముడిపై మద్రాస్ హైకోర్టు ఆగ్రహం
- సరైన చర్యలు తీసుకోకపోతే సీబీఐ విచారణకు ఆదేశిస్తామని తీవ్ర హెచ్చరిక
- రాజకీయ నేతలు రాజుల్లా మాట్లాడుతున్నారని కోర్టు వ్యాఖ్యలు



మహిళలను కించపరిచేలా అనుచిత వ్యాఖ్యలు చేసి వివాదంలో చిక్కుకున్న డీఎంకే నేత, మాజీ మంత్రి కె.పొన్ముడిపై మద్రాస్ హైకోర్టు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. ఈ విషయంలో తమిళనాడు పోలీసులు సరిగ్గా స్పందించకపోతే, కేసును సీబీఐకి అప్పగించాల్సి వస్తుందని మంగళవారం జరిగిన విచారణ సందర్భంగా హెచ్చరించింది. రాజకీయ నాయకుల మాటతీరుపై న్యాయస్థానం తీవ్ర వ్యాఖ్యలు చేసింది. "రాజ్యాంగంలోని ఆర్టికల్ 19ని అడ్డుపెట్టుకుని రాజకీయ నేతలు అడ్డూ అదుపూ లేకుండా మాట్లాడుతున్నారు. చేతికి మైక్ దొరకగానే తామే రాజులన్నట్టు వ్యవహరిస్తున్నారు. ఈ దేశం కేవలం రాజకీయ నాయకులది మాత్రమే కాదు. తాము కూడా అందరిలాగే మనుషుల మధ్యే బతుకుతున్నామన్న విషయాన్ని వారు గుర్తుంచుకోవాలి. ఇలాంటి వ్యాఖ్యలను మేం చూస్తూ ఊరుకోలేం" అని కోర్టు ఘాటుగా వ్యాఖ్యానించింది. ఈ కేసులో తదుపరి విచారణను ఆగస్టు 1వ తేదీకి వాయిదా వేస్తున్నట్లు హైకోర్టు ప్రకటించింది. గతంలో చెన్నైలో జరిగిన ఓ కార్యక్రమంలో పొన్ముడి మాట్లాడుతూ, ఓ సెక్స్ వర్కర్, కస్టమర్ మధ్య సంభాషణను ఉదహరిస్తూ అసభ్యకర పదజాలాన్ని ఉపయోగించారు. ఇందుకు సంబంధించిన వీడియో సామాజిక మాధ్యమాల్లో వైరల్ కావడంతో దుమారం రేగింది. ఆయన వ్యాఖ్యలు మహిళల గౌరవానికి భంగం కలిగించేలా ఉన్నాయని డీఎంకే ఎంపీ కనిమొళి, గాయని చిన్మయి, నటి ఖుష్బూ సహా పలువురు ప్రముఖులు తీవ్రంగా ఖండిరచారు. వివాదం ముదరడంతో డీఎంకే అధినేత, ముఖ్యమంత్రి స్టాలిన్ ఆయనను పార్టీ ఉప ప్రధాన కార్యదర్శి పదవి నుంచి తొలగించారు.





# కాంగ్రెస్ ప్రభుత్వం..సంక్షేమ ప్రభుత్వం

**జఫర్ ఘడ్,తెలంగాణ ముచ్చట్లు:**

- కాంగ్రెస్ ప్రభుత్వంలోనే పేదలకు సంక్షేమ ఫలాలు
- అవినీతి రహితంగా సంక్షేమ పథకాల అమలు
- కేటీఆర్ ముఖ్యమంత్రి రేవంత్ పై చేసిన అనుచిత వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నాను
- ఇదేనా తెలంగాణ సంస్కృతి, తెలంగాణ బాష...?
- సిగ్గు లజ్జా లేకుండా చేసిన వ్యాఖ్యల ద్వారా మీ లేకి తనం కనిపిస్తుంది
- 10ఏళ్ల పాలనలో అవినీతి, అక్రమాల ద్వారా వేల కోట్ల ఆస్తులు సంపాదించింది ఎవరూ.....?
- అధికారంలో ఉన్నప్పుడు చేసిన పాపాలకు కుటుంబ సభ్యులందరిపైనా కేసులు ఉన్నాయి
- తప్పలను కప్పిపుచుకోవడానికి ఎవరూసిగ్గు లేకుండా మాట్లాడుతున్నారో ప్రజలకు తెలుసు
- కేటీఆర్ నీ బాషను మార్చుకో... దీన్ని ప్రజలు హర్షించరు
- కల్యాణ లక్ష్మి, ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే,ఎంపీ

కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో తెలంగాణ దేశానికే మార్గదర్శకంగా నిలుస్తోందని వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య, మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి తెలిపారు.జఫర్ గడ్ మండల కేంద్రంలోని ఎంపిడివో కార్యాలయంలో ఏర్పాటు చేసిన కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్, మరియు ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కుల పంపిణీ కార్యక్రమానికి వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్యతో కలిసి ఎమ్మెల్యే కడియం శ్రీహరి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మండలంలోని 19మంది కల్యాణ లక్ష్మి లబ్ధిదారులకు 19లక్షల 02వేల 204రూపాయల విలువగల చెక్కులను అలాగే 36మంది ముఖ్యమంత్రి సహాయ నిధి లబ్ధిదారులకు 13లక్షల 29వేల 500రూపాయల విలువగల చెక్కులను మొత్తం 55మంది లబ్ధిదారులకు 32లక్షల 31వేల 704రూపాయలచెక్కులను లబ్ధిదారులకు లబ్ధిదారులకు అందజేశారు.

అనంతరం ఎమ్మెల్యే కడియం శ్రీహరి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పై 8లక్షల కోట్ల అప్పులు ఉన్నా వాటికీ మిత్తిలు కడుతూ కూడా పేద ప్రజల సంక్షేమాన్ని ఆపకుండా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు కొనసాగిస్తున్నారని తెలిపారు. రాష్ట్రంలో రైతులను అప్పుల ఊబి నుండి బయటకు తీసుకురావాలని 25లక్షల మంది రైతులకు 21వేల కోట్ల పంట రుణ మాఫీ చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదనీ అన్నారు. అయినా రెండు లక్షల పైన ఉన్న కొంత మందికి రుణ మాఫీ కాలేదని కొన్ని రాజకీయ పార్టీలు చౌకబారు విమర్శలు చేస్తున్నాయని ఆరోపించారు. రైతులకు పెట్టుబడి సాయం అందించాలని 9రోజుల్లోనే 64లక్షల మందిరైతులకు 9వేల కోట్ల రూపాయలను ఖాతాలలో జమ చేసి చరిత్ర సృష్టించిందని వెల్లడించారు. అలాగే మహిళకు ఫ్రీ బస్ సౌకర్యం, 200యూనిట్ల ఉచిత విద్యుత్, 500రూపాయల గ్యాస్ సబ్సిడీ వంటి పథకాలను మహిళలకు అందిస్తూనే ఇందిరమ్మ ఇల్లు, రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రైతు భరోసా పథకాలను అమలు చేస్తున్నట్లు వెల్లడించారు. దేశంలో ఎక్కడా లేని విధంగా రాష్ట్రంలోని పేద వర్గాల ఆకలిని గుర్తించి వారికి కడుపు నిండా అన్నం పెట్టాలనే ఆలోచనతో రేషన్ షాపుల ద్వారా తెల్ల రేషన్ కార్డు దారులకు 13వేల 500కోట్ల రూపాయల ఖర్చుతో 3కోట్ల 10లక్షల మందికి ఉచితంగా సన్న బియ్యం పంపిణీ చేస్తున్నట్లు వివరించారు. అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇల్లు కచ్చితంగా వస్తాయని హామీ ఇచ్చారు. సంక్షేమ పథకాల అమలులో ఎలాంటి అవినీతికి ఆస్కారం లేకుండా సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నామని, ఎవరూ కూడా పథకాల అమలులో ఎవరికీ ఒక్క రూపాయి కూడా ఇవ్వాల్సిన అవసరం లేదని స్పష్టం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అంటేనే సంక్షేమ ప్రభుత్వమని ఇలాంటి ప్రభుత్వానికి ప్రజలందరూ అండగా నిలవాలని కోరారు.

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై కేటీఆర్ అనుచిత వ్యాఖ్యలు వారి లేకి తనానికి నిదర్శనమని మండిపడ్డారు. కేటీఆర్ వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నట్లు తెలిపారు. ఇదేనా తెలంగాణ బాషా, తెలంగాణ సంస్కృతి అని ప్రశ్నించారు. సిగ్గు లేనిది ఎవరికీ.... 10ఏళ్ల పాలనలో అవినీతి, అక్రమాలకు పాల్పడి వేల కోట్ల ఆస్తులు సంపాదించింది ఎవరని అన్నారు. లక్ష కోట్లతో కట్టిన కాళేశ్వరం కూలిపోయింది.... ఫోన్ ట్యాపింగ్ ద్వారా మీరు చేసిన అరాచకాలు, లిక్కర్ స్కామ్ కేసులో వేల కోట్లు దండుకొని జైలుకు వెళ్ళింది ఎవరూ, అధికారంలో ఉన్నప్పుడు చేసిన పాపాలకు ఇప్పుడు కాళేశ్వరం, ఫోన్ ట్యాపింగ్, లిక్కర్ స్కామ్ కేసులలో ఇరుక్కున్న కుటుంబం ఎవరిదీ...... అయినా సిగ్గు లేకుండా మాట్లాడుతుంది ఎవరో ప్రజలకు తెలుసని దుయ్యబట్టారు. కేటీఆర్ తన బాషను మార్చుకోవాలని ఈ రకమైన బాషను తెలంగాణ ప్రజలు హర్షించరని హితవు పలికారు. ప్రభుత్వంలో ఏమైనా పొరపాట్లు జరిగితే ఎత్తి చూపాలని అంతేకాని మీ తప్పిదాలను కప్పిపుచుకోవడానికి ప్రభుత్వంపై విమర్శలు చేయడం సరైంది కాదని సూచించారు.

**ఎంపీ డా.కడియం కావ్య మాట్లాడుతూ....**

ముందుగా స్టేషన్ ఘనపూర్ శాసనసభ్యులు కడియం శ్రీహరికి జన్మదిన జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. నియోజకవర్గంలో అవినీతిరహిత పాలన అందించడమే మా ధ్యేయం అని ఎంపీ అన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందజేస్తామని స్పష్టం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో అన్ని వర్గాల ప్రజలకు న్యాయం జరుగుతుందని తెలిపారు. విద్యా, వైద్యం వ్యవసాయం ఇలా ప్రతి రంగంలో కాంగ్రెస్ ప్రభుత్వం దూసుకెళ్తుందని తెలియజేశారు. గత బి ఆర్ ఎస్ ప్రభుత్వం చేసిన 7 లక్షల కోట్ల అప్పులకు కాంగ్రెస్ ప్రభుత్వం వడ్డీలు కడుతూనే రాష్ట్రంలో అభివృద్ధి సంక్షేమ పథకాలను కొనసాగిస్తుందని అన్నారు. ఇల్లు లేని వారందరికీ ఇందిరమ్మ ఇల్లు రైతు రుణమాఫీ, రైతు భరోసా, రాజీవ్ వికాసం, సన్న బియ్యం వంటి అనేక సంక్షేమ సంక్షేమ పథకాలను ప్రభుత్వం అందజేస్తుందన్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం డబుల్ బెడ్ రూమ్ పేరుతో ప్రజలను మోసం చేసిందని విమర్శించారు. కాంగ్రెస్ పాలనలో ఇందిరమ్మ ఇళ్ళను అందజేయడం జరుగుతుందని అన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికి విడతల వారీగా ఇందిరమ్మ ఇండ్లను అందజేయడం జరుగుతుందన్నారు. గత పాలకుల వల్ల స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గం నిర్లక్ష్యానికి గురైందని విమర్శించారు.అనుభవం ఉన్న వ్యక్తి ఎమ్మెల్యే అయితే ఎలా ఉంటుందనడానికి కడియం శ్రీహరి గారి పాలనలో మనకు కనిపిస్తున్న నియోజకవర్గ అబివృద్దే అందుకు నిదర్శనం అన్నారు.ఈ కార్యక్రమంలో తహసీల్దార్, ఎంపిడివో, స్థానిక ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

## కేంద్రమంత్రి అశ్వినీ వైష్ణవ్‌కు పితృవియోగం

కేంద్ర మంత్రి అశ్వినీ వైష్ణవ్ కు పితృవియోగం సంభవించింది. గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతున్న అశ్వినీ వైష్ణవ్ తండ్రి దౌలాల్ వైష్ణవ్ .. జోధ్‌పూర్ ఎయిమ్స్ ఆస్పత్రి లో చికిత్స పొందుతూ మంగళవారం ఉదయం 11.52 గంటలకు తుదిశ్వాస విడిచారు. ఆరోగ్య పరిస్థితి విషమించడంతో 82 ఏళ్ల దౌలాల్ వైష్ణవ్ కొన్ని రోజుల క్రితం జోధ్‌పూర్ ఎయిమ్స్‌లో చేరారు. చికిత్స పొందుతూ ఇవాళ కన్నుమూశారు. ఈ మేరకు జోధ్‌పూర్ ఎయిమ్స్ ఒక ప్రకటన విడుదల చేసింది. 'రైల్వే మంత్రి అశ్వినీ వైష్ణవ్ తండ్రి మరణించారని తెలియజేయడానికి చింతిస్తున్నాం. గత కొన్ని రోజులుగా ఆయన తీవ్ర అనారోగ్యంతో ఇక్కడ చికిత్స పొందుతున్నారు. మా మెడికల్ టీమ్ శాయశక్తులా కృషి చేసినా ఆయన ప్రాణాలు కాపాడలేకపోయింది' అని ఎయిమ్స్ తన ప్రకటనలో పేర్కొంది.

## 67 మంది ప్రాణాలు కాపాడిన కుక్క

హిమాచల్ ప్రదేశ్‌ను భారీ వరదలు ముంచెత్తుతున్నాయి. ఇప్పటికే ఎంతో మంది ప్రాణాలు కోల్పోగా.. పలువురు గల్లంతయ్యారు. భారీగా ఆస్తినష్టం సంభవించగా.. వేలాది మంది నిరాశ్రయులు అయ్యారు. మరోవైపు కొండచరియలు విరిగిపడుతుండడంతో ప్రజలు బిక్కుబిక్కుమంటూ గడుపుతున్నారు. ఇప్పటివరకు 16 ప్రాంతాల్లో కొండచరియలు విరగిపడ్డాయి. ఈ ప్రమాదాల్లో 50మంది మరణించారు. ప్రభుత్వ సహాయక చర్యలు కొనసాగుతున్నాయి. ఈ క్రమంలో ఓ కుక్క 67 మంది ప్రాణాలు కాపాడిరది. కుక్క విశ్వాసానికి మారుపేరు అంటారు. తన ప్రాణాలను లెక్క చేయకుండా తమ యజమానులను కంటికి రేప్పలా కాపాడుతాయి. ఇప్పటికే ఎన్నో సంఘటనలు దీనికి నిదర్శనంగా నిలిచాయి. మండి జిల్లాలోని సియాతి గ్రామంలో అర్ధరాత్రి ఒంటిగంటకు భారీ కొండచరియ విరిగిపడిరది. ఈ అపాయం నుంచి కుక్క 67మందిని కాపాడిరది. జూన్ 30న అర్ధరాత్రి సియాతి గ్రామంపై కొండచరియ విరిగిపడిరది. ఇది జరిగే కొద్ది నిమిషాల ముందు.. గ్రామంలోని నరేంద్ర అనే వ్యక్తి పెంచుకుంటున్న కుక్క



అరవడం మొదలుపెట్టింది. ఏం జరిగిందా..? అని నరేంద్ర కుక్క దగ్గరికి వెళ్లాడు. బయట జోరుగా వర్షం కురుస్తుండగా.. తన ఇంటి గోడలకు పగుళ్లు ఏర్పడి వర్షం నీరు లీక్ అవుతున్నట్లు గుర్తించాడు. వెంటనే తన ఇంట్లోని వారందరినీ తీసుకుని బయటకు వెళ్లాడు. చుట్టపక్కల వారిని సైతం అలర్ట్ చేసి ఇళ్లకు దూరంగా తీసుకుని వెళ్లాడు. అలా వారు వెళ్లిన కాసేపటికే గ్రామంపై కొండచరియ విరిగిపడిరది. దీంతో కుక్కే తమ ప్రాణాలను కాపాడిరదని గ్రామస్థులు చెబుతున్నారు. కుక్క అరుపులతో ప్రాణాలతో బయటపడిన వారు.. ప్రస్తుతం త్రియంబల గ్రామంలో నిర్మించిన నైనా దేవి ఆలయంలో ఆశ్రయం పొందుతున్నారు. ప్రభుత్వం వారికి రూ.10 వేల ఆర్థిక సాయం అందించగా.. ఇతర గ్రామాల ప్రజలు సైతం ముందుకొచ్చి వారికి అండగా నిలిచారు. అయితే చాలా మంది గ్రామస్థులు రక్తపోటుతో బాధపడుతున్నారు. కాగా భారీ వర్షాలతో హిమాచల్ భారీగా నష్టపోయింది. కేంద్రం ఆదుకోవాలని రాష్ట్ర ప్రభుత్వం విజ్ఞప్తి చేస్తోంది.

## వీడనున్న మిస్టరీ!

- 241 మంది మృతికి కారణాలపై కొనసాగుతున్న దర్యాప్తు
- విమానం బ్లాక్ బాక్స్‌ల డేటాను విశ్లేషిస్తున్న అధికారులు
- రెండు ఇంజిన్లు ఒకేసారి ఆగిపోవడంపై ప్రధానంగా దృష్టి
- ఈ వారంలోనే నివేదికను ప్రజలకు విడుదల చేసే అవకాశం

దేశవ్యాప్తంగా తీవ్ర విషాదాన్ని నింపిన ఎయిర్ ఇండియా విమాన ప్రమాదంపై దర్యాప్తులో కీలక ముందడుగు పడిరది. ఈ ఘోర దుర్ఘటనకు సంబంధించిన ప్రాథమిక నివేదికను ఎయిర్‌క్రాఫ్ట్ యాక్సిడెంట్ ఇన్వెస్టిగేషన్ బ్యూరో పౌర విమానయాన మంత్రిత్వ శాఖకు సమర్పించింది. గుజరాత్ మాజీ సీఎం విజయ్ రూపానీ సహా 241 మందిని బలిగొన్న ఈ ప్రమాదంపై దర్యాప్తు బృందం తన ప్రాథమిక అంచనాలను ఈ నివేదికలో పొందుపరిచింది. గత నెల జూన్ 12న అహ్మదాబాద్‌లోని సర్దార్ వల్లభ్‌భాయ్ పటేల్ విమానాశ్రయం నుంచి లండన్‌కు బయలుదేరిన ఈ విమానం, టేకాఫ్ అయిన కేవలం 32 సెకన్లకే కుప్పకూలింది. ఈ దుర్ఘటనలో విమానంలోని ఇద్దరు పైలట్లు, 10 మంది సిబ్బంది, ప్రయాణికులు సహా 241 మంది సజీవ దహనమయ్యారు. అదృష్టవశాత్తు సీటు నంబర్ 11ఏలో కూర్చున్న ఒక్క ప్రయాణికుడు మాత్రమే ప్రాణాలతో బయటపడ్డాడు. ప్రమాదానికి గల కారణాలను ఛేదించేందుకు అధికారులు ముమ్మర దర్యాప్తు కొనసాగిస్తున్నారు. ప్రమాద స్థలంలో లభ్యమైన కాక్‌పిట్ వాయిస్ రికార్డర్ (సీవీఆర్), ఫ్లైట్ డేటా రికార్డర్ (ఎఫ్‌డీఆర్)లను విశ్లేషిస్తున్నారు. ముఖ్యంగా విమానం టేకాఫ్ అయ్యే కీలక సమయంలో పైలట్లు ప్రమాదవశాత్తు ఫ్యూయల్ స్విచ్‌లను ఆఫ్ చేశారా? అనే కోణంలో దర్యాప్తు బృందాలు దృష్టి సారించాయి. బ్లాక్ బాక్స్‌ల డేటాను, విమాన శకలాల్లో లభించిన ఫ్యూయల్ స్విచ్‌ల భాగాలను పోల్చి చూస్తున్నారు. అదే సమయంలో రెండు ఇంజిన్లు ఒకేసారి ఫెయిల్ అయ్యాయా? అనే కోణంలో కూడా విచారణ జరుగుతోంది. విమానం 400 అడుగుల కంటే తక్కువ ఎత్తులో ఉన్నప్పుడు రెండు ఇంజిన్లు ఆగిపోతే ఎలా స్పందించాలనే దానిపై పైలట్లకు శిక్షణ ఉండదని నిపుణులు చెబుతున్నారు. ఈ నేపథ్యంలో దర్యాప్తు అధికారులు సమర్పించిన నివేదిక కీలకంగా మారింది. ఈ వారంలోనే ఈ నివేదికను ప్రజలకు విడుదల చేయనున్నట్లు, దాని ద్వారా ప్రమాద కారణాలపై స్పష్టత వచ్చే అవకాశం ఉందని ప్రభుత్వ ఉన్నతాధికారులు తెలిపారు.



## ప్రైవేట్ వీడియోతో బ్లాక్‌మెయిల్

- 3 కోట్లు కోల్పోయిన సీఏ..
- ముంబైలో ఆత్మహత్య

**ముంబై:** ముంబైలోని సాంటాక్రజ్‌లో ఉన్న 32 ఏళ్ల వ్యక్తిని అతని స్నేహితులు బ్లాక్ మెయిల్ చేశారు. ఓ ప్రైవేటు వీడియోతో అతన్ని బెదిరించి .. అతని ఖాతాలో ఉన్న సొమ్మును డ్రా చేసుకున్నారు. ఈ ఘటనతో మానసిక ఆందోళనకు లోనైన రాజ్ లీలా మోరే ఆత్మహత్య చేసుకున్నాడు. అతను చార్టెడ్ అకౌంటెంట్ ఉద్యోగం చేస్తున్నాడు. సీఏ రాజ్ లీలా మృతి పట్ల వకోలా పోలీసు స్టేషన్‌లో ఎఫ్ఐఆర్ నమోదు చేశారు. రాజ్ వద్ద నుంచి మూడు పేజీల సూసైడ్ నోట్ రికవరీ చేశారు. తన ఆత్మహత్యకు రాహుల్ పర్వాని, సాబా ఖురేషి కారణమని రాజ్ నోట్‌లో పేర్కొన్నాడు. కంపెనీ అకౌంట్ నుంచి డబ్బులు చోరీ చేసేలా వత్తిడి చేసినట్లు చెప్పాడు. తన స్వంత సేవింగ్స్‌ను కూడా బ్రేక్ చేసేలా ఆ ఇద్దరూ ప్రవర్తించారని సూసైడ్ నోట్‌లో పేర్కొన్నాడు. బెదిరింపులు, ఆత్మహత్యకు ప్రేరేపణ వంటి అభియోగాలు ఆ ఇద్దరిపై బుక్ చేసినట్లు పోలీసులు వెల్లడిరచారు. స్టాక్



మార్కెట్‌లో రాజ్ భారీగా ఇన్వెస్ట్ చేసిన విషయాన్ని ఆ ఇద్దరికీ తెలుసు. అతనికి మంచి ఉద్యోగం ఉంది. భారీగా జీతం కూడా వస్తోంది. ప్రైవేటు వీడియోను సర్క్యులేట్ చేస్తానని బెదిరిస్తూ ఆ ఇద్దరూ రాజ్ మోరేను బ్లాక్‌మెయిల్ చేశారు. కంపెనీకి చెందిన అకౌంట్లలో ఉన్న డబ్బును.. తమ పర్సనల్ అకౌంట్లకు ట్రాన్స్‌ఫర్ చేయించారు. రాజ్ వద్ద నుంచి అతని లగ్జరీ కారును కూడా బలవంతంగా తీసుకెళ్లారు. సూసైడ్ నోట్‌లో తన తల్లికి సారీ చెప్పాడతను. మంచి కొడుకగా ఉండలేకపోయినట్లు తెలిపాడు. వచ్చే జన్మలో నా లాంటి కొడుకును నీకు ఇవ్వొద్దు అని ఆ దేవుడిని ప్రార్థిస్తున్నట్లు చెప్పాడు. పూనం ఆంటీ మా అమ్మను మంచి చూసుకో, వేర్వేరు అకౌంట్లలో పాలసీలు ఉన్నాయని, ఆ డబ్బును అమ్మకు ఇవ్వమని తన నోట్‌లో అతను పేర్కొన్నాడు. తన ఆత్మహత్యకు రాహుల్ పర్వాని, సాబా ఖురేషి కారణమన్నాడు. నిందితులు ఇద్దరు సుమారు మూడు కోట్ల వరకు బాధితుడి నుంచి అక్రమ రీతిలో కాజేసినట్లు పోలీసులు తెలిపారు

# ట్రంప్‌తో ఎలాన్ మస్క్ వైరం..!




ప్రపంచ కుబేరుడు ఎలాన్ మస్క్‌కు చెందిన టెస్లా కంపెనీ షేర్లు భారీగా పతనమయ్యాయి. అమెరికా అధ్యక్షుడు ట్రంప్‌తో వైరం నేపథ్యంలో టెస్లా షేర్లు 8శాతం వరకు నష్టపోయాయి. ట్రంప్‌తో వివాదం నేపథ్యంలో కొత్తగా 'ది అమెరికన్ పార్టీ'ని స్థాపించిన విషయం తెలిసిందే. ఈ క్రమంలో మస్క్ తీసుకున్న నిర్ణయం పెట్టుబడిదారులను ఆందోళనకు గురి చేసింది. ఈ క్రమంలో ఒక్క రోజులోనే టెస్లా మార్కెట్ విలువ నుంచి రూ.1.4 బిలియన్లకుపైగా సంపద తుడిచిపెట్టుకుపోయింది. టెస్లా షేరు ధర 315.35కి తగ్గింది. గతేడాది డిసెంబర్‌లో టెస్లా షేర్ 488 డాలర్లతో గరిష్టంతో పోలిస్తే చాలా తక్కువ. కేవలం ఆరు నెలల్లోనే 35శాతం తతగ్గింది. వరుసగా డెలివరీలు తగ్గుతున్న నేపథ్యంలో మస్క్ రాజకీయాలపై ఎక్కువగా దృష్టి సారిస్తున్నాడా? టెస్లాపై దృష్టి పెట్టడం లేదా? అంటూ పెట్టుబడిదారులు ప్రశ్నిస్తున్నారు. అయితే, ఎలాన్ మస్క్ కొత్త రాజకీయ పార్టీని స్థాపించడంతో టెస్లా షేరు ధర భారీగా పడిపోయింది. మస్క్ అమెరికన్ పార్టీ ప్రకటన పెట్టుబడిదారులను కలవరానికి గురి చేస్తున్నది. ముఖ్యంగా కంపెనీ అమ్మకాలు పడిపోతున్నాయి. ఈ సమయంలోనే ఎలాన్ మస్క్ 2026 మధ్యంతర ఎన్నికలు, 2028 అధ్యక్ష ఎన్నికల్లో డెమొక్రాట్స్, రిపబ్లికన్లు ఇద్దరినీ సవాల్ చేసే లక్ష్యంతో కొత్త రాజకీయ వేదికగా 'అమెరికా పార్టీ'ని ఏర్పాటు చేస్తున్నట్లు ప్రకటించారు. ఆకస్మిక నిర్ణయం వాల్‌స్ట్రీట్‌కు ఏమాత్రం రుచించలేదు. రాజకీయరంగ ప్రవేశం టెస్లా వ్యాపారం నుంచి ఆయన దృష్టి మళ్లించే అవకాశం ఉందని విశ్లేషకులు పేర్కొంటుండగా.. పెట్టుబడిదారులు ఆందోళనకు గురవుతున్నారు. అయితే మస్క్ తనను తాను చాలా బలహీనంగా మార్చుకుంటున్నాడని పెట్టుబడిదారులు ఆందోళనకు గురవుతున్నట్లుగా సాక్సో మార్కెట్స్ విశ్లేషకులు పేర్కొన్నారు. టెస్లా ఇప్పటికే వరుసగా రెండు త్రైమాసికాల్లో డెలివరీ లక్ష్యాలను సాధించలేకపోయింది. ఇప్పుడు మస్క్ రాజకీయ రంగ ప్రవేశంతో టెస్లా భవిష్యత్ వృద్ధిపై ఆశలు సన్నగిల్లుతున్నాయి.

టెస్లా కంపెనీ మార్కెట్ కాపిటలైజేషన్ ఈ ఏడాది జులై 4వ తేదీ నాటికి 1.01 ట్రిలియన్ డాలర్లుగా మాక్రో ట్రెండ్స్ అంచనా వేసింది. సోమవారం నాటికి (జులై 7) మార్కెట్ క్యాప్ 946.2 బిలియన్ డాలర్లకు తగ్గింది. ఈ ఏడాది నేటి వరకు టెస్లా 22శాతం తగ్గింది. టెస్లా షేర్లు డిసెంబర్ 18, 2024 రోజున ఆల్‌టైమ్ రికార్డు స్థాయిలో 488.54 డాలర్లకు చేరింది. అప్పటి నుంచి దాదాపు 40శాతం తగ్గింది. ప్రస్తుతం 292.04 డాలర్లకు తగ్గింది. మస్క్ రాజకీయ పార్టీ కారణంగా టెస్లా వ్యాపారంపై భారీగా ప్రభావం పడుతుందని విశ్లేషకులు పేర్కొంటున్నారు. 2024 డిసెంబర్‌లో డొనాల్డ్ ట్రంప్ తిరిగి ఎన్నికైన తర్వాత టెస్లా స్టాక్ గరిష్ట స్థాయి నుంచి 35శాతం పడిపోయింది. ఈవీలకు విధానపరమైన మద్దతు ఆశలు ర్యాలీకి ఆజ్యం పోశాయి. అయితే, ట్రంప్ ప్రస్తుతం ఈవీ సబ్సిడీలు తగ్గిస్తానని చెప్పడం, రాజకీయంగా బహిరంగంగానే ఘర్షణకు దిగడం టెస్లా ఆర్థికంగా నష్టాలను ఎదుర్కొనే పరిస్థితి నెలకొంది. ప్రపంచ ఈవీ అమ్మకాల్లో టెస్లా ముందంజలో ఉన్నప్పటికీ రాజకీయ వివాదం మరింత ముదిరితే స్టాక్స్ మరింత ఒత్తిడిల ఉండవచ్చని విశ్లేషకులు హెచ్చరిస్తున్నారు. ఈ నెల 23న కంపెనీ క్యూ2 ఫలితాలను వెల్లడిరచనున్నది. ఈ క్రమంలో పెట్టుబడిదారులు ఆదాయ నివేదిక కోసం నిశితంగా పరిశీలిస్తున్నారు. దాంతో టెస్లా వ్యాపారం ఎలా సాగుతుందో తెలియనున్నది. అప్పటి వరకు, సబ్సిడీలు, డెలివరీలు, మస్క్ రాజకీయ భవిష్యత్తు చుట్టూ ఉన్న అనిశ్చితి స్టాక్‌పై ఒత్తిడి కొనసాగనున్నది. టెస్లా డెలివరీస్ అంచనాలు తప్పినా.. రాజకీయ ఉద్రిక్తతలు అంచనాలను పెరిగితే స్టాక్ మరింత అల్లకల్లోలానికి గురయ్యే అవకాశం ఉందని మార్కెట్ నిపుణులు హెచ్చరిస్తున్నారు.



# వింటేజ్ కాఫీ రూ.215 కోట్ల సమీకరణ

ప్రిఫరెన్షియల్ పద్ధతిలో ఈక్విటీ షేర్లు, కన్వర్టబుల్ వారంట్ల జారీ ద్వారా రూ.215.76 కోట్ల సమీకరణకు బోర్డు సభ్యుల నుంచి ఆమోదం లభించిందని హైదరాబాద్‌కు చెందిన వింటేజ్ కాఫీ అండ్ బెవరేజెస్ లిమిటెడ్ (వీసీబీఎల్) సోమవారం వెల్లడిరచింది. అయితే, ఈ ఇష్యూకు షేర్‌హోల్డర్లతో పాటు ఇతర అనుమతులు ఇంకా రావాల్సి ఉందని కంపెనీ స్పష్టం చేసింది. ఈ ఇష్యూ ద్వారా సమీకరించనున్న నిధులను 5,000 ఎంటీపీఏ సామర్థ్యంతో ఫ్రీజ్ డ్రైడ్ కాఫీ ప్లాంట్ ఏర్పాటుకు ఉపయోగించనున్నట్లు తెలిపింది. అంతేకాకుండా ప్రీమియం కాఫీ విభాగంలో మెరుగైన మార్కెట్ వాటాను దక్కించుకునేందుకు ఇది దోహదపడుతుందని పేర్కొంది. కాగా, కంపెనీకి చెందిన స్ప్రే డ్రైడ్ అండ్ అగ్లోమెరాటెడ్ కాఫీ ఉత్పత్తి సామర్థ్యం ప్రస్తుతమున్న 6,500 ఎంటీపీఏ నుంచి 2026 మార్చి చివరికల్లా 11,000 ఎంటీపీఏకు పెరగవచ్చని వీసీబీఎల్ అంచనా వేస్తోంది.




# ఆద్యంతం లాభనష్టాల మధ్య భారత స్టాక్ మార్కెట్ సూచీలు


భారత స్టాక్ మార్కెట్ సూచీలు సోమవారం పరిమిత శ్రేణిలోనే కదలాడినప్పటికీ, ఆద్యంతం లాభనష్టాల మధ్య ఊగిసలాటలకు లోనయ్యాయి. సెన్సెక్స్ చివరికి 9.61 పాయింట్ల అతి స్వల్ప లాభంతో 83,442.50 వద్ద స్థిరపడిరది. నిఫ్టీ ఏమార్పు లేకుండా 25,461.30 వద్ద ముగిసింది. భారత ఎగుమతులపై అమెరికా ప్రకటించిన అదనపు సుంకాలు ఈ నెల 9 నుంచి అమలులోకి రానున్నాయి. పైగా, అమెరికాభారత్ మధ్య ద్వైపాక్షిక వాణిజ్య ఒప్పందం ఇంకా ఖరారు కాకపోవడంతో మార్కెట్ మదుపరులు కొత్త పెట్టుబడుల విషయంలో వేచి చూసే ధోరణిని కనబరిచారు. ఆసియా మార్కెట్లో బలహీన ట్రెండ్, విదేశీ పోర్ట్‌ఫోలియో పెట్టుబడులు మళ్లీ తరలిపోతుండటం వంటి అంశాలూ మన సూచీలపై ఒత్తిడి పెంచాయని ఈక్విటీ విశ్లేషకులు పేర్కొన్నారు. సెన్సెక్స్‌లోని 30 కంపెనీల్లో 12 మాత్రమే రాణించాయి.

## హైదరాబాద్‌లో మహిళా సిబ్బందితో తొలి ఇన్సూరెన్స్ శాఖ ప్రారంభం..

**ఆదిత్య బిర్లా క్యాపిటల్‌కు చెందిన లైఫ్**

ఇన్సూరెన్స్ విభాగం, ఆదిత్య బిర్లా సన్ లైఫ్ ఇన్సూరెన్స్ కంపెనీ లిమిటెడ్, హైదరాబాద్‌లోని హిమాయత్‌నగర్‌లో పూర్తిగా మహిళలతో నడిచే తమ తొలి బ్రాంచ్‌ను ప్రారంభించింది. హైదరాబాద్‌లో కార్యకలాపాలు విస్తరించే క్రమంలో భాగంగా మహిళలకు సాధికారత, సమానావకాశాలు కల్పించే దిశగా ఈ శాఖను ప్రారంభించామని సంస్థ తెలిపింది. కంపెనీ ఈ ఏడాది తొలినాళ్లలో ముంబైలోని ములుండ్‌లో పూర్తిగా మహిళా సిబ్బందితో ఒక శాఖను ప్రారంభించగా హైదరాబాద్ శాఖ రెండోది. హిమాయత్‌నగర్ శాఖను పూర్తిగా మహిళలు నిర్వహిస్తారు. మహిళా సలహాదారులు శిక్షణ కార్యక్రమాలు, క్లయింట్ సమావేశాలపై దృష్టి సారించడంలో ఇది సహాయపడుతుంది. ఆదిత్య బిర్లా సన్ లైఫ్ ఇన్సూరెన్స్ కంపెనీ లిమిటెడ్ ఎండీ సీఈవో కమ్లేశ్ రావు మాట్లాడుతూ... ''మహిళల సాధికారత ఒక బాధ్యత మాత్రమే కాదు, మా వ్యూహాత్మక ప్రాధాన్యత కలిగిన అంశం కూడా. సమతౌల్యతను సాధించేందుకు తోడ్పడుతూ, ఆకాంక్షలను గౌరవించే విధంగా వర్క్‌ప్లేస్‌లను తీర్చిదిద్దడం ద్వారా సమ్మిళిత వృద్ధికి దోహదపడటంలో ఈ ఆల్‌ఉమెన్ శాఖ ఒక నిదర్శనం. నాయకత్వం వహించేందుకు, వృద్ధి చెందడానికి, స్ఫూర్తిగా నిలవడానికి మహిళలకు దీర్ఘకాలిక అవకాశాలు కల్పించడమే మా లక్ష్యం'' అని అన్నారు. ఆదిత్య బిర్లా సన్ లైఫ్ ఏఎంసీ తమ స్ట్రక్చర్డ్ ఆపర్చునిటీస్ ఫండ్ సిరీస్ మొదటి ముగింపును ప్రకటించింది. ఈ కోఇన్వెస్ట్‌మెంట్లతో సహా రూ.700 కోట్లను సమీకరించింది. మొత్తం రూ.2,500 కోట్లు (రూ.1,250 కోట్ల గ్రీన్ షూ ఎంపికతో) సేకరించాలని లక్ష్యంగా పెట్టుకుంది. ఎండీ, సీఈఓ ఎ.బాలసుబ్రమణియన్ మాట్లాడుతూ, ఈ ఫండ్ విజయం ప్రైవేట్ క్రెడిట్ విభాగంలో మదుపరులకు ఉన్న విశ్వాసాన్ని ప్రతిబింబిస్తుందని, కార్పొరేట్ వృద్ధికి మద్దతునిస్తూ విలువను సృష్టించగల తమ సామర్థ్యంపై నమ్మకం ఉందని పేర్కొన్నారు.

# పెరగనున్న మొబైల్ రీఛార్జ్ ధరలు...!







మొబైల్ యూజర్లకు మళ్లీ షాకింగ్ న్యూస్. ఈ ఏడాది చివరి నాటికి మొబైల్ రీఛార్జ్ ధరలు 10 నుంచి 12 శాతం పెరిగే అవకాశం ఉందని నివేదికలు చెబుతున్నాయి. గత జులై 2024లో ఇప్పటికే టెలికాం కంపెనీలు ధరలను 11 నుంచి 23 శాతం వరకు పెంచాయి. ఇప్పుడు మరోసారి రీఛార్జ్ ప్లాన్‌ల ధరలు పెంచే అవకాశం ఉందని తెలుస్తోంది. దీంతో రీఛార్జ్ ప్లాన్స్ మరింత ఖరీదైనవిగా మారనున్నాయి. అయితే, ఈసారి కంపెనీలు కొత్త విధానాన్ని అనుసరించనున్నట్లు సమాచారం. మధ్య స్థాయి, ఖరీదైన రీఛార్జ్ ప్లాన్‌లను ఎంచుకునే వినియోగదారులపై ఈ ధరల పెంపు ఎక్కువగా ఉంటుందని తెలిసింది.

మళ్లీ పెంపు ఎందుకు : భారతీ ఎయిర్‌టెల్, రిలయన్స్ జియో, వొడాఫోన్ ఐడియా వంటి ప్రముఖ టెలికాం సంస్థలు ఈ ధరల పెంపును అమలు చేయనున్నాయని ఓ నివేదిక తెలిపింది. గత ధరల పెంపు తర్వాత కేవలం 18 నెలల్లోనే మరోసారి ధరలు పెరగడం వినియోగదారులకు నిజంగా ఆందోళన కలిగించే విషయమని చెప్పవచ్చు. అయితే, ఈ ధరల పెంపునకు ప్రధాన కారణం మే నెలలో యాక్టివ్ సబ్‌స్క్రైబర్ల సంఖ్య గణనీయంగా పెరగడమని అంటున్నారు. దీంతో భారత టెలికాం రంగంలో మొత్తం యాక్టివ్ సబ్‌స్క్రైబర్ల సంఖ్య 108 కోట్లకు చేరింది. వీరి అవసరాలకు సంబంధించి సెకండరీ సిమ్‌లు మళ్లీ వినియోగంలోకి రావడం కూడా ఒక కారణమని చెబుతున్నారు.

తక్కువ ధర ప్లాన్స్ మాత్రం.. : తక్కువ ప్లాన్‌ల ధరలను పెంచితే, వినియోగదారులు ఇతర టెలికాం కంపెనీలకు మారే అవకాశం ఉందని కంపెనీలు భావిస్తున్నాయి. అందుకే, తక్కువ ధరల ప్లాన్‌లను అలాగే ఉంచి, ఎక్కువ ధరల ప్లాన్‌ల ధరలను పెంచాలని చూస్తున్నాయి. ఈ ధరల పెంపు విధానంలో కంపెనీలు డేటా వినియోగం, డేటా స్పీడ్, ఎక్కువ డేటా వినియోగం ఆధారంగా వినియోగదారులను విభజించే అవకాశం ఉందని సమాచారం.

లాభాలను పెంచుకోవడానికి.. : ఈ విధానం ద్వారా కంపెనీలు తమ వినియోగదారులను ఇతర నెట్‌వర్క్‌లకు కోల్పోకుండా, ఆదాయాన్ని పెంచుకోవాలని లక్ష్యంగా పెట్టుకున్నాయి. మొత్తంగా ఈ ధరల పెంపు మాత్రం వినియోగదారులకు అదనపు భారం కావొచ్చు. అయినప్పటికీ టెలికాం కంపెనీలు తమ వ్యాపార లాభాలను పెంచుకోవడానికి ఈ నిర్ణయం తీసుకుంటున్నాయి. ఈ మార్పులు ఎలా అమలవుతాయి. వినియోగదారులు దీనిని ఎలా స్వీకరిస్తారనేది చూడాలి మరి.

# జీఎంఆర్ ఏరో టెక్నిక్‌తో ఆకాశ ఎయిర్ ఒప్పందం




బోయింగ్ 737 మ్యాక్స్ విమానాలకు నిర్వహణ సేవలు

జీఎంఆర్ ఏరో టెక్నిక్‌తో ఆకాశ ఎయిర్ ఒప్పందం కుదుర్చుకుంది. ఇందులో భాగంగా ఆకాశ ఎయిర్‌కు చెందిన బోయింగ్ 737 మ్యాక్స్ విమానాలకు బేస్ మెయింటెనెన్స్ సేవలను అందించనున్నట్లు మెయింటెనెన్స్, రిపేర్, ఓవర్‌హాలింగ్ (ఎంఆర్‌ఓ) సేవల సంస్థ జీఎంఆర్ ఏరో టెక్నిక్ వెల్లడిరచింది. మూడేళ్ల పాటు ఈ సేవలందించేందుకు గాను ఆకాశ ఎయిర్‌తో ఒప్పంద పత్రాలపై సంతకాలు చేసినట్లు జీఎంఆర్ ఏరో టెక్నిక్ తెలిపింది. హైదరాబాద్‌లోని జీఎంఆర్ ఏరోస్పేస్ అండ్ ఇండస్ట్రియల్ పార్క్‌లో ఉన్న తమ అత్యాధునిక ఎంఆర్‌ఓ కేంద్రంలో ఈ సేవలను అందించనున్నట్టు జీఎంఆర్ తెలిపింది. దేశంలోని ప్రముఖ విమానయాన సంస్థలకు విశ్వసనీయ భాగస్వామిగా పెరుగుతున్న తమ స్థానానికి ఇది దర్పణమని జీఎంఆర్ ఏరోటెక్నిక్ ప్రెసిడెంట్ అశోక్ గోపీనాథ్ అన్నారు. తమ సాంకేతిక పరిజ్ఞానం, నిర్వహణా సామర్థ్యం, కస్టమర్ ప్రధాన వైఖరికి ఇది ఒక పరీక్ష అని పేర్కొన్నారు. విమానాల భద్రత, విశ్వసనీయతకు అత్యున్నత ప్రాధాన్యం ఇస్తామని, జీఎంఆర్ ఏరోటెక్నిక్‌తో తమ భాగస్వామ్యం దీన్ని మరింత సుస్థిరం చేస్తుందని ఆకాశ ఎయిర్ సహ వ్యవస్థాపకుడు, చీఫ్ ఆపరేటింగ్ ఆఫీస్ బెల్సన్ కోటిన్హో అన్నారు. 2022లో ప్రారంభమైన ఆకాశ ఎయిర్ ప్రస్తుతం 23 దేశీయ, 5 అంతర్జాతీయ గమ్యాలకు సర్వీసులు నడుపుతోంది. లీప్ 1బీ ఇంజన్లతో కూడిన 226 బోయింగ్ 737 మ్యాక్స్ విమానాలకు ఆర్డర్లు జారీ చేసింది.

# మార్కెట్లోకి టాటా ఏస్ ప్రో




టాటా మోటార్స్ మార్కెట్లోకి సరికొత్త తేలికపాటి వాణిజ్య వాహనం (ఎల్‌సీవీ) టాటా ఏస్ ప్రో తీసుకువచ్చింది. సోమవారం నాడిక్కడ జరిగిన కార్యక్రమంలో కంపెనీ వైస్ ప్రెసిడెంట్, బిజినెస్ హెడ్ పినాకీ హల్దార్ ఈ చిన్న కార్గో ట్రక్‌ను విడుదల చేశారు. ఈ ఎల్‌సీవీ ప్రారంభ ధర రూ.3.99 లక్షలు. పెట్రోల్, బైఫ్యూయల్ (సీఎన్‌జీ ప్లస్ పెట్రోల్), ఎలక్ట్రిక్ వేరియంట్లలో ఇది అందుబాటులో ఉంటుందని హల్దార్ తెలిపారు. ఔత్సాహిక పారిశ్రామికవేత్తల వ్యాపార అవసరాలకు తగ్గట్టుగా ఆధునిక ఫీచర్లతో ఈ వాహనాలను తీసుకువచ్చినట్లు ఆయన చెప్పారు. 2005లో టాటా ఏస్‌ను కంపెనీ మార్కెట్లోకి తీసుకువచ్చినప్పటి నుంచి వినియోగదారుల నుంచి మంచి స్పందన లభిస్తూ వస్తోందన్నారు. 694 సీసీ ఇంజన్‌తో పెట్రోల్ వేరియంట్‌ను తీసుకురాగా బైఫ్యూయల్ వేరియంట్‌ను సీఎన్‌జీ మోడ్ సహా 5 లీటర్ల పెట్రోల్ బ్యాకప్ ట్యాంక్‌తో రూపొందించినట్లు ఆయన చెప్పారు. కాగా 14.4 కిలోవాట్ బ్యాటరీతో కూడిన ఎలక్ట్రిక్ వేరియంట్ ఒకసారి చార్జింగ్‌తో 155 కిలోమీటర్ల దూరం ప్రయాణిస్తుందన్నారు. ఎలక్ట్రిక్ వేరియంట్ ధర రూ.6.5 లక్షల నుంచి రూ.6.8 లక్షల మధ్యన ఉండగా బైఫ్యూయల్ వేరియంట్ ధరలు రూ.4.99 లక్షల నుంచి రూ.5.99 లక్షల మధ్యన ఉన్నాయని హల్దార్ తెలిపారు.

# క్యాప్‌జెమినీ గూటికి డబ్ల్యూఎన్‌ఎస్

**డీల్ విలువ రూ.28,380 కోట్లు**




డిజిటల్ బిజినెస్ ప్రాసెస్ సర్వీసెస్ (బీపీఎస్) కంపెనీ డబ్ల్యూఎన్‌ఎస్‌ను 330 కోట్ల డాలర్లకు (సుమారు రూ.28,380 కోట్లు) కొనుగోలు చేస్తున్నట్లు ఫ్రాన్స్‌కు చెందిన ఐటీ కంపెనీ క్యాప్‌జెమినీ సోమవారం ప్రకటించింది. ఇందుకు ఇరు కంపెనీల బోర్డులు ఆమోదం తెలిపాయి. ఈ ఒప్పందం పూర్తిగా నగదు రూపంలో జరగనుంది. డబ్ల్యూఎన్‌ఎస్‌కు చెందిన ఒక్కో షేరుకు క్యాప్‌జెమినీ 76.50 డాలర్లు చెల్లించనుంది. డబ్ల్యూఎన్‌ఎస్ షేరు గత 90 రోజుల సగటు ట్రేడిరగ్ ధరతో పోలిస్తే 28 శాతం అధికమిది. కృత్రిమ మేధ (ఏఐ) ఆధారిత వ్యాపార కార్యకలాపాల్లో క్యాప్‌జెమినీ అగ్రగామిగా ఎదిగేందుకు ఈ డీల్ దోహదపడనుంది. ఎందుకంటే, డబ్ల్యూఎన్‌ఎస్ ఏజెంటిక్ ఏఐ, అటానమస్ ఏఐ ఏజెంట్ల ద్వారా బీపీఎస్ సేవలందిస్తోంది. మార్కెట్లో ఏజెంట్ ఏఐ, అటానమస్ ఏఐ ఏజెంట్ల సేవలకు గిరాకీ శరవేగంగా పెరుగుతోంది. కాగా, అంతర్జాతీయంగా కార్యకలాపాలు సాగిస్తున్న క్యాప్‌జెమినీ.. హైదరాబాద్ సహా భారత్‌లోని పలు నగరాల్లో కార్యాలయాలను కలిగి ఉంది. డబ్ల్యూఎన్‌ఎస్ విషయానికొస్తే, చెన్నైకి చెందిన కేశవ్ ఆర్ మురుగేశ్ లండన్ కేంద్రంగా 1990లో ఈ కంపెనీని ప్రారంభించారు. డబ్ల్యూఎన్‌ఎస్‌కు భారత్ రెండో కేంద్రంగా ఉంది. చెన్నై, హైదరాబాద్, విశాఖపట్నంలోనూ కార్యాలయాలను కలిగి ఉంది. ఈ కంపెనీ షేర్లు న్యూయార్క్ స్టాక్ ఎక్స్ఛేంజీలో ట్రేడవుతున్నాయి.

తెలంగాణ ముచ్చట్లు TELANGANA MUCHATLU
ఎడిటర్ : బొల్లెపాక రాజేష్ తెలుగు దిన పత్రిక

# భారత క్రికెట్‌లో ఓ సంచలనం..!

దిగ్గజ బౌలర్ బుమ్రా గైర్హాజరీలో ఇంగ్లండ్‌తో రెండో టెస్టులో చోటు దక్కించుకున్న ఈ బీహార్ కుర్రాడు వచ్చిన అవకాశాన్ని రెండు చేతులా ఒడిసిపట్టుకున్నాడు. హైదరాబాదీ స్పీడ్‌స్టర్ సిరాజ్ జతగా బర్మింగ్‌హామ్‌లో వికెట్ల వేట కొనసాగించాడు. 'కృషి ఉంటే మనిషి రుషులవుతారు.. మహా పురుషులవుతారు' ఇది ముమ్మాటికి నిజం! ప్రతిభకు కులం, మతం, ప్రాంతం గీటురాయి కాదని మరోమారు నిరూపితమైంది. అభివృద్ధికి ఆమడదూరంలో ఉండే బీహార్ నుంచి ఓ క్రికెట్ సంచలనం ప్రపంచ దృష్టిని ఆకర్షించింది. బాహ్య ప్రపంచానికి దూరంగా ఉండే ఆ రాష్ట్రంలో మారుమూల గ్రామం నుంచి వచ్చిన ఓ తురుపుముక్క.. బ్రిటిష్ గడ్డపై తళుక్కున మెరిసింది. గెలుపే ఎరుగని బర్మింగ్‌హామ్‌లో ఇంగ్లండ్ బ్యాటర్లను ఆ బీహార్ బుల్లెట్ గడగడలాడిరచింది. ఎన్నాళ్లుగానో దిగ్గజాలకు సాధ్యం కాని రికార్డును తన అద్భుత బౌలింగ్‌తో సాకారం చేసిన ఆ బౌలరే ఆకాశ్‌దీప్.




ఆకాశ్‌దీప్ ప్రస్తుత భారత క్రికెట్‌లో ఓ సంచలనం! దిగ్గజ బౌలర్ బుమ్రా గైర్హాజరీలో ఇంగ్లండ్‌తో రెండో టెస్టులో చోటు దక్కించుకున్న ఈ బీహార్ కుర్రాడు వచ్చిన అవకాశాన్ని రెండు చేతులా ఒడిసిపట్టుకున్నాడు. హైదరాబాదీ స్పీడ్‌స్టర్ సిరాజ్ జతగా బర్మింగ్‌హామ్‌లో వికెట్ల వేట కొనసాగించాడు. నిర్జీవమైన పిచ్‌పై బంతిని ఇరువైపులా స్వింగ్ చేస్తూ ఇంగ్లండ్ బ్యాటర్లకు పట్టపగలు చుక్కలు చూపించాడు. వైవిధ్యమైన పేస్‌తో ప్రపంచ మేటి బ్యాటర్‌గా వెలుగొందుతున్న రూట్‌తో పాటు పలువురు ఇంగ్లండ్ బ్యాటర్ల వికెట్లు తీసి ఔరా అనిపించుకున్నాడు.

ఆకాశ్ కెరీర్‌ను ఓసారి పరిశీలిస్తే.. బర్మింగ్‌హామ్‌కు ముందు బర్మింగ్‌హామ్ తర్వాత అన్నట్లు ఉంటుంది. 58 ఏండ్ల తర్వాత బర్మింగ్‌హామ్‌లో టీమ్‌ఇండియా బోణీ కొట్టడంలో ఈ బీహారీ బాబుదే కీలక భూమిక. ఇంగ్లండ్ గడ్డపై చేతన్‌శర్మ తర్వాత టెస్టుల్లో 10 వికెట్లు తీసిన రెండో భారత బౌలర్‌గా నిలిచిన ఆకాశ్ క్రికెట్ ప్రస్థానం ఒడిదొడుకుల పయనం. అసలు క్రికెట్ అంటేనే పెద్దగా పరిచయం లేని బీహార్‌లోని దెహ్రీలో డిసెంబర్ 15, 1996లో ఆకాశ్ జన్మించాడు. రెక్కాడితే డొక్కాడని కుటుంబం నుంచి వచ్చిన ఆకాశ్‌కు క్రికెట్ అంటే ఎనలేని ఇష్టం. 2011వన్డే ప్రపంచకప్‌లో మహేంద్రసింగ్ ధోనీ విన్నింగ్ సిక్స్ చూసి క్రికెట్‌పై మరింత మక్కువ పెంచుకున్న ఈ యువ క్రికెటర్‌కు తగిన ప్రోత్సాహం దొరకలేదు. ఏదైనా పనిచేస్తే గానీ రోజు గడవని స్థితిలో తండ్రి నుంచి ఎలాంటి మద్దతు లభించలేదు. కానీ అతడు ఆటపై మక్కువతో బీహార్ నుంచి పనికోసం బెంగాల్‌కు రావడం అతని క్రికెట్ కెరీర్‌కు నాందిపడిరది. 2010లో దుర్గాపూర్‌కు వచ్చిన ఆకాశ్.. తన అంకుల్ సహాయంతో స్థానిక క్రికెట్ క్లబ్‌లో చేరాడు. అక్కడి నుంచి అంచలంచెలుగా ఎదుగుతున్న క్రమంలో రెండు నెలల వ్యవధిలో తండ్రితో పాటు సోదరున్నీ కోల్పోవాల్సి వచ్చింది. సరైన వైద్య సౌకర్యాలు లేని కారణంగా ఆప్తులను కోల్పోయిన ఆకాశ్ మూడేండ్ల పాటు క్రికెట్‌కు పూర్తిగా దూరమయ్యాడు. ఆ తర్వాత కోల్‌కతాలో యునైటెడ్ క్లబ్ ద్వారా సీఏబీ సెకండ్ డివిజన్ లీగ్‌లో అరంగేట్రం చేశాడు. అక్కడి నుంచి బెంగాల్ అండర్23 జట్టులోకి వచ్చాడు. అనతికాలంలోనే బెంగాల్ మూడు ఫార్మాట్లలో కీలక బౌలర్‌గా ఎదిగాడు. 2019లో రంజీ రన్నరప్‌గా నిలిచిన బెంగాల్ జట్టులో ఆకాశ్ 35 వికెట్లతో సత్తాచాటాడు. ఇలా ఫార్మాట్ ఏదైనా బెంగాల్ తరపున అదరగొడుతూ 2021 ఐపీఎల్ వేలంలో ఆర్‌సీబీతో చేరాడు. దేశవాళీలో ఆకాశ్ అద్భుత ప్రదర్శనను పరిగణనలోకి తీసుకున్న సెలెక్టర్లు జాతీయ జట్టులో అవకాశం కల్పించారు. 2024 ఫిబ్రవరిలో రాంచీ వేదికగా ఇంగ్లండ్‌తో మ్యాచ్ ద్వారా అత డు టెస్టుల్లో అరంగేట్రం చేశాడు. ఇప్పటి వరకు 8మ్యాచ్‌లాడిన ఈ 28 ఏండ్ల క్రికెటర్ 28.60 సగటుతో 25 వికెట్లు పడగొట్టాడు.

అక్కకు అంకితం : బర్మింగ్‌హామ్ టెస్టులో తన 10 వికెట్ల ప్రదర్శనను ఆకాశ్‌దీప్.. తన అక్కకు అంకితం చేశాడు. క్యాన్సర్ కోసం ప్రస్తుతం చికిత్స తీసుకుంటున్న తన అక్క కండ్లలో ఆనందం కోసమేనని ఉబికి వస్తున్న కన్నీటితో అతడు చెప్పుకొచ్చాడు. మ్యాచ్ ముగిసిన తర్వాత పుజారతో ఇంటర్వ్యూలో ఆకాశ్ తన మనసులోని మాటను పంచుకున్నాడు. గత కొన్ని నెలల నుంచి తన అక్క క్యాన్సర్ కోసం చికిత్స తీసుకుంటుందని, ఆమె త్వరలో కోలుకోవాలని ఆశిస్తున్నట్లు భావోద్వేగానికి గురయ్యాడు. ఓవైపు మనసులో మెలితిప్పే బాధను అనుభవిస్తూ అతను భారత్‌కు అందించిన అపూర్వ విజయాన్ని అందరూ కొనియాడుతున్నారు.

జూనియర్ షమీ..! : ఆకాశ్‌దీప్‌ను అప్పుడే అందరూ జూనియర్ షమీ అంటూ పొగుడుతున్నారు. కచ్చితమైన వేగానికి స్వింగ్ జోడిస్తూ వికెట్ల వేట కొనసాగించే షమీని తలపిస్తున్నాడని అందరూ అభినందనలు కురిపిస్తున్నారు. బుల్లెట్ లాంటి బంతులతో వికెట్లను విరగ్గొట్టే షమీ లాగే ఇంగ్లండ్‌తో రెండో టెస్టులో ఆకాశ్.. ఇంగ్లీష్ బ్యాటర్లను క్లీన్‌బౌల్డ్ చేసిన తీరు ఫ్యాన్స్‌కు కనులవిందుగా మారింది. ఇంగ్లండ్ పేసర్లంతా కలిసి 593 పరుగులిచ్చి 9 వికెట్లు తీస్తే.. ఒక్క ఆకాశే 187 పరుగులతో 10 వికెట్లు పడగొట్టి సత్తాచాటాడు. ఇందులో 7 వికెట్లు క్లీన్‌బౌల్డ్ కావడం విశేషం.

# జాతీయస్థాయిలో గాడియంకు పతకాల పంట




జాతీయస్థాయి జిమ్నాస్టిక్స్ ఈవెంట్ 'జిమ్‌క్విన్ 2025' రెండో ఎడిషన్‌లో హైదరాబాద్‌కు చెందిన ది గాడియం స్కూల్ విద్యార్థులు పతకాల పంట పండిరచారు. దేశంలోని 15 రాష్ట్రాలకు చెందిన వివిధ అకాడమీలు, పాఠశాలల నుంచి సుమారు 850 మంది యువ జిమ్నాస్ట్‌లు రిథమిక్, డాన్స్, ఆర్టిస్టిక్ జిమ్నాస్టిక్స్‌తో పాటు ఫ్లోర్ రొటీన్స్ గ్రూప్ అక్రోబాటిక్స్ ఈవెంట్లలో సత్తా చాటారు. ఈ పోటీల్లో ఆతిథ్య గాడియం స్కూల్ విద్యార్థులు ఏకంగా 113 స్వర్ణాలు, 150 వెండి, 168 కాంస్య పతకాలతో కలిపి మొత్తంగా 431 పతకాలను గెలుచుకున్నారు. తమిళనాడులోని సేలం నుంచి వచ్చిన హై ట్కప్లెయర్స్.. 231 పతకాలతో రెండో స్థానంలో నిలిచింది. సోమవారం జరిగిన ముగింపు వేడుకల్లో గాడియం స్కూల్ వ్యవస్థాపకురాలు, డైరెక్టర్ కె. కీర్తిరెడ్డి విజేతలకు బహుహతులు అందజేశారు.

# రికార్డును వద్దనుకున్నాడు..!

టెస్టు క్రికెట్‌లో వెస్టిండీస్ దిగ్గజం బ్రియాన్ లారా (400 నాటౌట్) అరుదైన రికార్డును అధిగమించాలనేది ప్రతి క్రికెటర్ చిరకాల స్వప్నం. టెస్టుల్లో రెండో వేగవంతమైన ట్రిపుల్ సెంచరీ చేసిన ఆటగాడిగా ముల్డర్. 297 బంతుల్లో ముల్డర్ మూడొందల మార్క్‌ను అందుకొన్నాడు. 2008లో చెన్నైలో దక్షిణాఫ్రికాతో మ్యాచ్‌లో సెహ్వాగ్ 278 బంతుల్లోనే త్రిశతకం బాదాడు. ముల్డర్ ఏ367గ లారా రికార్డుకు 33 పరుగుల దూరంలో ఇన్నింగ్స్ డిక్లేర్ టెస్టు క్రికెట్‌లో వెస్టిండీస్ దిగ్గజం బ్రియాన్ లారా (400 నాటౌట్) అరుదైన రికార్డును అధిగమించాలనేది ప్రతి క్రికెటర్ చిరకాల స్వప్నం. కానీ, ఆ రికార్డుకు కేవలం 33 పరుగుల దూరంలోనే ఉన్నా వద్దనుకున్నాడు. దక్షిణాఫ్రికా తాత్కాలిక కెప్టెన్ వియాన్ ముల్డర్




(334 బంతుల్లో 49 ఫోర్లు, 4 సిక్స్‌లతో 367 నాటౌట్) చరిత్ర సృష్టించే అరుదైన అవకాశాన్ని కాదనుకుని నిస్వార్థంగా ఆలోచించి ఇన్నింగ్స్‌ను డిక్లేర్ చేశాడు. జింబాబ్వేతో జరుగుతున్న రెండో టెస్టులో ఆటకు రెండో రోజు నిన్నటి స్కోరు 465/4తో తొలి ఇన్నింగ్స్‌ను కొనసాగించిన దక్షిణాఫ్రికా 626/5 వద్ద డిక్లేర్ చేసింది. ఓవర్‌నైట్ బ్యాటర్ ముల్డర్ త్రిశతకం పూర్తి చేసుకోవడంతోపాటు జోరు మీదున్నాడు. ఈ క్రమంలో లారా క్వాడ్రపుల్ సెంచరీ రికార్డును బద్దలుకొడతాని అందరూ భావించారు. కానీ, 33 పరుగుల దూరంలో ఉండగా దక్షిణాఫ్రికా అనూహ్యంగా ఇన్నింగ్స్‌ను డిక్లేర్ చేసింది. అయితే, సౌతాఫ్రికా తరఫున అత్యధిక రన్స్ చేసిన బ్యాటర్‌గా హాషీమ్ ఆమ్లా (311)ను ముల్డర్ వెనక్కినెట్టాడు. కాగా, తొలి ఇన్నింగ్స్‌లో 170 రన్స్‌కే కుప్పకూలిన జింబాబ్వే ఫాలో ఆన్‌లో పడిరది. సీన్ విలియమ్స్ (83 నాటౌట్)కు సహకారం అందలేదు. స్పిన్నర్ ప్రినెలన్ సుబ్రయన్ 4 వికెట్లు పడగొట్టాడు. అనంతరం 456 పరుగుల లోటుతో రెండో ఇన్నింగ్స్ ఆరంభించిన జింబాబ్వే సోమవారం ఆట ఆఖరికి 51/1 స్కోరు చేసింది.

# వింబుల్డన్ క్వార్టర్‌ఫైనల్లో నొవాక్ జొకోవిచ్

ఏడుసార్లు చాంపియన్ నొవాక్ జొకోవిచ్ వింబుల్డన్ క్వార్టర్‌ఫైనల్లో అడుగుపెట్టాడు. సోమవారం జరిగిన ప్రీక్వార్టర్స్‌లో ఆరో సీడ్ జొకోవిచ్ 16, 64, 64, 64తో 11వ సీడ్ అలెక్స్ డిమినార్‌పై గెలిచాడు. ఈ వేదికపై జొకో క్వార్టర్స్ చేరడం ఇది 16వసారి. మరో ప్రీక్వార్టర్‌ఫైనల్లో 22వ సీడ్ కొబోలీ 64, 64, 67 (7), 76 (2)తో సిలిచ్‌కు చెక్ పెట్టాడు. ఆదివారం అర్ధరాత్రి జరిగిన ప్రీక్వార్టర్‌ఫైనల్లో డిఫెండిరగ్ చాంప్ అల్కారజ్ 67 (7), 63, 64, 64తో 14వ సీడ్ రుబ్లేవ్‌పై పోరాడి గెలిచాడు. మరో మ్యాచ్‌లో నోరీ 63, 76 (4), 67 (9), 67 (7), 63తో జారీని చిత్తు చేశాడు. మహిళల సింగిల్స్‌లో అన్‌సీడెడ్ బెలిండా బెన్సిక్ 76 (4), 64తో 18వ సీడ్ అలెగ్జాండ్రోవాకు షాకిచ్చి క్వార్టర్స్‌కు చేరింది. ఇతర రౌండ్16 మ్యాచ్‌ల్లో 13వ సీడ్ అనిసిమోవా 62, 57, 64తో 30వ సీడ్ ఎన్‌సోకోవాపై, 19వ సీడ్ సంసనోవా 75, 75తో బౌజాసపై విజయంతో ముందంజ వేశారు.

ప్రీక్వార్టర్స్‌లో భాంబ్రీ జోడీ ఓటమి: పురుషుల డబుల్స్‌లో భారత ఆటగాడు యుకీ భాంబ్రీ/రాబర్ట్ గాలోవే (అమెరికా) జోడీ జోరుకు ప్రీక్వార్టర్స్‌లో బ్రేక్ పడిరది. రౌండ్16 పోరులో స్పెయిన్, అర్జెంటీనా జంట గ్రానోలెర్స్/జెబలోస్ 64, 36, 76 (4)తో భాంబ్రీ ద్వయంపై నెగ్గింది. మిక్స్‌డ్ డబుల్స్ రౌండ్16 మ్యాచ్‌లో భాంబ్రీ/జియాంగ్ (చైనా) జంట 67 (8), 36తో మార్సెలో (ఎల్‌సాల్వెడార్)/జాంగ్ (చైనా) జోడీ చేతిలో ఓటమి పాలైంది.





# తెలంగాణలో ఒలింపిక్స్ నిర్వహించండి..

భారత్‌లో 2036లో నిర్వహించనున్న ఒలింపిక్స్ క్రీడల్లో కనీసం రెండు గేమ్స్‌ను తెలంగాణలో నిర్వహించాలని కేంద్ర క్రీడల శాఖ మంత్రి మాండవీయకు సీఎం రేవంత్‌రెడ్డి విజప్తి చేశారు. సోమవారం ఢల్లీ వెళ్లిన సీఎం.. కేంద్ర మంత్రితో భేటీ అయ్యారు. ఈ సందర్భంగా పలు అంశాలపై కేంద్ర మంత్రితో చర్చించారు. ముఖ్యంగా ఖేలో ఇండియా గేమ్స్2026ను తెలంగాణలో నిర్వహించాలని కోరారు. భువనగిరిలో సింథటిక్ అథ్లెటిక్ ట్రాక్, మల్టీపర్పస్ ఇండోర్ స్టేడియం, రా యగిరిలో స్విమ్మింగ్‌పూల్, పాలమూరు, మహాత్మాగాంధీ యూనివర్సిటీల్లో సింథటిక్ అథ్లెటిక్ ట్రాక్, కరీంనగర్ శాతవాహన యూనివర్సిటీలో మల్టీపర్పస్ హాల్, హైదరాబాద్ హకీంపేటలో అర్చరీ రేంజ్, సింథటిక్ హాకీఫీల్డ్, ఎల్‌బీ స్టేడియంలో స్క్వాష్ కోర్టు, నేచురల్ ఫుట్‌బాల్ ఫీల్డ్ అభివృద్ధి, సింథటిక్ ట్రాక్, గచ్చిబౌలిలో హాకీగ్రౌండ్ ఆధునికీకరణకు రూ.100 కోట్లు కేటాయించాలని విజ్ఞప్తి చేశారు. తెలంగాణ ప్రభుత్వం ఇప్పటికే క్రీడా వసతుల మెరుగుకు అన్ని విధాలా కృషి చేస్తున్నదని, తగిన సహకారం ఇవ్వాలని సీఎం కోరారు. అజయ్ దేవగణ్, కపిల్‌దేవ్‌తోనూ భేటీ

ఢల్లీ పర్యటనలో భాగంగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి.. బాలీవుడ్ నటుడు అజయ్ దేవగణ్, టీం ఇండియా మాజీ కెప్టె న్ కపిల్‌దేవ్‌తోనూ సమావేశమయ్యారు. ఈ చర్చల సందర్భంగా తెలంగాణలో అంతర్జాతీయ ఫిల్మ్‌సిటీని ఏర్పాటుచేసేందుకు అజయ్ దేవగణ్ ఆసక్తి వ్యక్తంచేశారు. అదే విధంగా ఏఐ సాంకేతికత జోడిరపుతో వీఎఫ్ఎక్స్, స్మార్ట్ స్టూడియోలతో కూడిన ఫిల్మ్ ఇన్‌స్టిట్యూట్ ఏర్పాటుకు సంబందించి సీఎంకు ప్రతిపాదనలు అందించారు. హైదరాబాద్‌లో స్పోర్ట్స్ యూనివర్సిటీ ఏర్పాటుపై సీఎం రేవంత్, క్రికెట్ దగ్గజం కపిల్‌దేవ్ మధ్య చర్చలు జరిగాయి.





# చిక్కుల్లో ఆర్సీబీ పేసర్..!

ఐపీఎల్ ఛాంపియన్ రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు పేసర్ యశ్ దయాల్ చిక్కుల్లో పడ్డాడు. లైంగిక వేధింపులకు పాల్పడినట్టు ఆరోపణలు ఎదుర్కొంటున్న దయాల్‌పై ఎఫ్‌ఐఆర్ నమోదైంది. పెళ్లి చేసుకుంటానని నమ్మించి.. మోసం చేశాడని ఘాజియాబాద్‌కు చెందిన మహిళ ఇచ్చిన ఫిర్యాదులో పోలీసులు అతడిపై భారత న్యాయ సంహిత లోని సెక్షన్ 69 కింద కేసు రిజిస్టర్ చేశారు. ఆరోపణలు రుజువైతే స్పీడ్‌స్టర్‌కు 10 ఏళ్ల జైలు శిక్ష పడడం ఖాయమని చెబుతున్నారు పోలీసులు. ఈమధ్యే ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి యోగీ ఆదిత్యనాథ్‌కి విన్నవించే కేంద్రంలో దయాల్ తనను మోసం చేశాడని సదరు మహిళ బాధను వెళ్లబోసుకుంది. దాంతో, కేసు నమోదు చేసి.. ప్రాథమిక విచారణ చేపట్టిన పోలీసులు దయాల్‌పై ఎఫ్‌ఐఆర్ నమోదు చేశారు. దయాల్‌పై లైంగిక వేధింపుల కేసు పెట్టిన ఆమె సంచలన విషయాల్ని తన ఫిర్యాదులో పేర్కొంది. 'దయాల్, నేను ఐదేళ్లు రిలేషన్‌షిప్‌లో ఉన్నాం. అతడు నన్ను వాళ్ల కుటుంబానికి పరిచయం చేశాడు. దాంతో, నన్ను పెళ్లి చేసుకుంటాడని నమ్మాను. కానీ, అతడు నమ్మించి మోసం చేశాడు.

# ఐసీసీ సీఈఓగా సంజోగ్ గుప్తా

అంతర్జాతీయ క్రికెట్ మండలి (ఐసీసీ) సీఈఓగా సంజోగ్ గుప్తా నియమితుడయ్యాడు. సంజోగ్ పేరును ఐసీసీ చైర్మన్ జైషా సోమవారం అధికారికంగా ప్రకటించాడు. ప్రస్తుతం సంజోగ్ జియోస్టార్‌లో స్పోర్ట్స్ అండ్ లైవ్ ఎక్స్‌పీరియన్స్ విభాగానికి సీఈఓగా బాధ్యతలు నిర్వహిస్తున్నాడు. 2010లో స్టార్ ఇండియాలో జర్నలిస్టుగా చేరిన సంజోగ్ అంచెలంచెలుగా ఎదిగాడు. కొత్త క్రికెట్ వ్యూహాలను రూపకల్పన చేయడంలో, క్రీడా సంబంధిత వ్యాపార రంగంలో సంజోగ్‌కు అపార అనుభవముందని జైషా తెలిపాడు. ఇక, ఈ పోస్టుకు 25 దేశాల నుంచి 2,500



దరఖాస్తులు రాగా, వడపోత అనంతరం 12 మందితో తుది జాబితాను తయారు చేసి, వారి నుంచి సంజోగ్‌ను ఎంపిక చేశామన్నాడు.

Printed,Published and Owned by RAJESH BOLLEPAKA,Printed at Amulya Publications and Printers Graphics,H.No:2-19/1,Thatikayala,Dharmasagar,Hanmakonda,506151 and Published at H.No:2-19/1,Thatikayala,Dharmasagar, Hanmakonda,506151.Editor:BOLLEPAKA RAJESH.RNI:TELTEL/2023/88710.Contact:9493669669.Email:telanganamuchatlu.in@gmail.com.Website:www.telanganamuchatlu.in